Website: www.subhatelangana.in

RNI-TELTEL/2017/72695

గురువారం
24 అక్టోబర్ 2024

ఎడిటర్:
నాగళ్ళ చంద్రశేఖర్

సంపుటి : 8
సంచిక : 167
పేజీలు : 6
వెల : 3/-

శుభ తెలంగాణ

ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

మేడ్చల్

Circulated at Hyderabad, Rangareddy, Warangal, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar

అన్ని రంగాల్లో వైఫల్యం.. అన్ని వర్గాల్లో ఆగ్రహం!

- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్
- సకల జనులను ఈ కాంగ్రెస్ సర్కార్ దగా చేసింది
- ఉద్యోగులు.. నిరుద్యోగులు.. విద్యార్థులు.. రైతులు.. కార్మికులు.. మహిళలు సమాజంలోని ప్రతి సెక్షన్ ఆందోళన బాటలోనే ఉన్నారు

శుభ తెలంగాణ హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. అన్ని వర్గాల్లోనూ తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతుందన్నారు. సకల జనులను ఈ కాంగ్రెస్ సర్కార్ దగా చేసిందని ధ్వజమెత్తారు. ఉద్యోగులు.. నిరుద్యోగులు.. విద్యార్థులు.. రైతులు.. కార్మికులు.. మహిళలు

- మిగతా3లో

గత ఏడాది కంటే తగ్గిన రాబడి

- ఆర్నెల్లలో వచ్చింది 39 శాతమే!
- ప్రాధమ్యాలు పెరుగుతున్న వేళ రాబడి తగ్గుదలతో సర్కారు ఆందోళన
- 2652 కోట్ల పన్నేతర రాబడులే ఊరట
- ఆర్నెల్లలో 1,01,131 కోట్ల వ్యయం
- 'కాగ్' సెప్టెంబరు నెల నివేదిక

శుభ తెలంగాణ హైదరాబాద్

ఆర్థిక సంవత్సరంలో ఆర్నెల్లు గడిచిపోయినా రాష్ట్ర ప్రభుత్వానికి ఆశించిన స్థాయిలో ఆదాయం రాలేదు. సర్కారు అంచనాలకు, వస్తున్న రాబడులకు పొంతన ఉండడం లేదు. బడ్జెట్‌లో అంచనా వేసిన దానికంటే చాలా తక్కువ రాబడి వస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఓవైపు ప్రభుత్వ ప్రాధమ్యాలు పెరిగిపోతుండగా.. అందుకు తగ్గట్లుగా రాబడులు లేకపోవడం ఇబ్బందికరంగా మారుతోంది. మూడో దశ రుణమాఫీ, ఖరీఫ్ సీజన్ రైతు భరోసా, సమగ్ర గురుకుల విద్యాలయాల భవనాల నిర్మాణం వంటివాటికి నిధులు అవసరమైన వేళ..

- మిగతా3లో



టెర్రర్ ఫండింగ్‌పై ద్వంద్వ ప్రమాణాలు

- చైనాకు మోదీ చురకలు
- ఉగ్రవాదంపై పోరుకు యావత్ ప్రపంచం ఏకతాటిపై నిలవాలి
- ఉగ్రవాదం, ఉగ్రవాదులకు నిధుల సరఫరా అనేవి చాలా తీవ్రమైన సమస్యలు
- వీటిని చాలా సమర్థవంతంగా ఎదుర్కోవాలి
- ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే రాడికలైజేషన్‌పై అప్రమత్తంగా ఉండాలి
- యువతను అతివాదులుగా మారేందుకు ప్రేరేపించడాన్ని (రాడికలైజేషన్) సమష్టిగా ప్రపంచదేశాలు అడ్డుకోవాలి

జీవన్ రెడ్డి ఆవేదనతో మాట్లాడుతున్నారు

- ఫిరాయింపులు హైకమాండ్ నిర్ణయమే..
- టీపీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు
- జీవన్ రెడ్డి విమర్శలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు
- ఫిరాయింపులు పార్టీ విధానానికి వ్యతిరేకమని, ఫిరాయించిన వారిపై వేటు వేయలన్న జీవన్ రెడ్డి
- ఆ వ్యాఖ్యలు జీవన్ రెడ్డి వ్యక్తిగతమన్న టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- అందరితో చర్చించాకే ఎమ్మెల్యేలను చేర్చుకున్నట్లు వెల్లడి

శుభ తెలంగాణ హైదరాబాద్

కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసమ్మతి నేపథ్యంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహించడంపై అసంతృప్తి వ్యక్తం చేయడంపై ఆయన స్పందించారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకోవాలన్నది హైకమాండ్ నిర్ణయమని తెలిపారు. దాని ప్రకారమే ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రతిష్ఠకు ఎక్కడా భంగం వాటిల్లదని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. గంగారెడ్డి హత్యపై ఉన్నతాధికారులతో మాట్లాడామని పేర్కొన్నారు. హత్య కేసులో విచారణ జరుగుతుందని.. త్వరలోనే అన్ని విషయాలు తెలుస్తాయని తెలిపారు.

- మిగతా3లో

తాటాకు చప్పళ్లకు భయపడేది లేదు

- కేటీఆర్ లీగల్ నోటీసుపై బండి సంజయ్ ఘాటు జవాబు
- రాజకీయంగా ఎదుర్కోలేక నోటీసులా.. విమర్శలకు నోటీసులే సమాధానమా..
- మాటకు మాట... నోటీసుకు నోటీసుతోనే జవాబిస్తా"

శుభ తెలంగాణ హైదరాబాద్

తన పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ కేంద్రమంత్రి బండిసంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసు పంపిన విషయం తెలిసిందే. తాజాగా కేటీఆర్ లీగల్ నోటీసుపై కేంద్రమంతి ఘాటైన జవాబిచ్చారు. "తాటాకు చప్పళ్లకు

- మిగతా3లో

బ్రిక్స్‌లో చేరేందుకు 30 దేశాలు ఆసక్తి చూపుతున్నాయ్

- రష్యా అధ్యక్షుడు పుతిన్
- కూటమి విస్తరణ కోసం ఎవరినిపడితే వారిని చేర్చుకోదల్చుకోలేదు
- సమర్థంగా పని చేయడాన్ని దృష్టిలో పెట్టుకొనే గ్రూపు విస్తరణపై చర్చిస్తాం

దూసుకొస్తున్న 'దానా' తుఫాన్



- ఓడరేవుల్లో రెండో ప్రమాద హెచ్చరికలు జారీ
- వాయవ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫాన్‌గా రూపాంతరం చెందుతుందని వాతావరణశాఖ అంచనా
- గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము లోపు తీరం దాటే అవకాశం

భారత్‌లోనే పోషకాహార లోపం

- 77 శాతం చిన్నారులకు పౌష్టికాహారం దూరమే
- మధ్య ప్రాంతాల్లో ఈ సమస్య భారత్‌లోనే ఎక్కువగా ఉంది
- 6-23 నెలల వయస్సు గల 77 శాతం మంది పిల్లలకు పౌష్టికాహారం అందట్లేదేఉఛ
- పిల్లలకు అందించే ఆహార నాణ్యతను అంచనా వేయడానికి కనీస ఆహార వైవిధ్యం స్కోర్‌ను ఉపయోగించాలి

నిషేధిత జాబితాలోకి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు

- రియాల్టీ రంగం తీవ్ర ఒక ఒత్తిడి ఎదుర్కొంటోంది
- ప్రభుత్వం హైడ్రాను తెరపైకి తీసుకురావడంతో చెరువులను ఆక్రమించి నిర్మించిన భవనాలు నేలకూలుతున్నాయి.
- హెచ్ఎండీఏ అధికారులు ఈ లేఅవుట్లను "ఏపీ రిజిస్ట్రేషన్ చట్టం" ప్రకారం నిషేధిత జాబితాలో చేర్చారు

12 M Wide Road
9 M Wide Road
15M Wide Road
Amenities Space 1
Amenities Space 2
Office
12m Main Road

శుభ తెలంగాణ హైదరాబాద్

అవి హెచ్ఎండీఏ పరిధిలో లేఅవుట్లు.. ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకుంటే.. నిషేధిత జాబితాలోకి.. ఇందులో మీ ప్లాట్లు ఏమైనా ఉన్నాయో చూసుకోండి..హైదరాబాదులోని రియాల్టీ రంగం తీవ్ర ఒక ఒత్తిడి ఎదుర్కొంటోంది. ప్రభుత్వం హైడ్రాను తెరపైకి తీసుకురావడంతో చెరువులను ఆక్రమించి నిర్మించిన భవనాలు నేలకూలుతున్నాయి. అక్రమంగా ఏర్పాటు చేసిన లేఅవుట్లు రద్దవుతున్నాయి. బఫర్ జోన్, ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న నిర్మాణాలు నేలమట్టమవుతున్నాయి. హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో వందలాది పంచాయతీలు ఉన్నాయి. వాటి పరిధిలో చాలావరకు లేఅవుట్లు ఉన్నాయి. అయితే వాటిని బ్లాక్ లిస్ట్ లో పెట్టారని వార్తలు వస్తున్నాయి. దీనిపై హైదరాబాద్ నగర వ్యాప్తంగా విస్తృతంగా చర్చ నడుస్తోంది. దీంతో లే అవుట్లు వేసిన యజమానులు.. వాటిని కొనుగోలు చేసిన వారు ఆందోళన చెందుతున్నారు.. హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ అథారిటీ ఏర్పడక ముందే హైదరాబాద్ నగర్

- మిగతా3లో

టెర్రర్ ఫండింగ్‌పై ద్వంద్వ ప్రమాణాలు

కజాన్: ఉగ్రవాదంపై పోరుకు యావత్ ప్రపంచం ఏకతాటిపై నిలవాలని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దీనిపై ద్వంద్వ ప్రమాణాలకు తావీయరాదని పరోక్షంగా చైనా తీరును ఎండగట్టారు. కజాన్‌లో జరుగుతున్న 16వ బ్రిక్స్ సదస్సు ముగింపు సమావేశంలో మోదీ మాట్లాడుతూ, ఉగ్రవాదం అనే తీవ్ర సమస్యను కలిసికట్టుగానే ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. ఇలాంటి అంశాల్లో ద్వంద్వ ప్రమాణాలు సరికాదన్నారు. "ఉగ్రవాదం, ఉగ్రవాదులకు నిధుల సరఫరా అనేవి చాలా తీవ్రమైన సమస్యలు. వీటిని చాలా సమర్ధవంతంగా ఎదుర్కోవాలి. ఇందుకు అంతా కలిసికట్టుగా పనిచేయాలి" అని మోదీ సూచించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర నేరుగా ఏ దేశం పేరును ప్రస్తావించకపోయినప్పటికీ ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్థాన్‌కు చైనా ఆర్థిక సహాయాన్ని ఎండగట్టారు. ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే రాడికలైజేషన్‌పై అప్రమత్తంగా ఉండాలన్నారు. యువతను అతివాదులుగా మారేందుకు ప్రేరేపించడాన్ని (రాడికలైజేషన్) సమష్టిగా ప్రపంచదేశాలు అడ్డుకోవాలని అన్నారు. అంతర్జాతీయ తీవ్రవాదంపై యూఎన్ కాంప్రహెన్సివ్ కన్వెన్షన్‌లో ప్రస్తావించిన పెండింగ్ అంశాలపై కూడా అంతా కలిసికట్టుగా పనిచేయాలని సభ్యదేశాలకు మోదీ పిలుపునిచ్చారు. సైబార్ సెక్యూరిటీ అనేది కీలకమని, సైబర్ సెక్యూరిటీ, సేఫ్, సెక్యూర్ ఏఐపై అంతర్జాతీయ రెగ్యులేషన్సపై సభ్యదేశాలు కలిసకట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదీ అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, డబ్ల్యూటీఓ వంటి గ్లోబల్ సంస్థల్లో కూడా ఎప్పటికప్పుడు సంస్కరణలు తెచ్చేందుకు ముందుకు రావాలని సూచించారు. చర్చలు, దౌత్యానికి భారత్ బాసటగా నిలుస్తుందని, యుద్ధానికి కాదని ప్రధాని మరోసారి స్పష్టం చేశారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ఆహారం, నీరు, ఇంధనం, ఆరోగ్యం వంటి అంశాలు అన్ని దేశాలకు ప్రాధాన్యతాంశాలని అన్నారు. 'బ్రిక్స్' అంటే విభజన గ్రూప్ కాదని, పబ్లిక్ ఇంట్రస్ట్ గ్రూప్ అనే స్పష్టమైన సందేశాన్ని ప్రపంచ దేశాలకు మనం ఇవ్వాలని అన్నారు.

కొత్త దేశాలకు స్వాగతం

బ్రిక్స్ భాగస్వా్మ దేశంగా కొత్త కొత్తదేశాలకు స్వాగతం పలికేందుకు ఇండియా సిద్ధంగా ఉందని మోదీ స్పష్టం చేశారు. అయితే ఇందుకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకోవాల్సి ఉంటుందన్నారు. బ్రిక్స్ వ్యవస్థాపక దేశాల అభిప్రాయాలను గౌరవించాల్సి ఉంటుందన్నారు. జోహెన్సె స్బర్గ్ సమ్మిట్‌లో అంగీకరించిన సిద్ధాంతాలు, ప్రమాణాలు, క్రైటీరియా, ప్రొసీజర్‌ను తూచ తప్పకుండా సభ్యదేశాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని దిశానిర్దేశం చేశారు.

మహారాష్ట్ర ఎన్నికల్లో ..బీఆర్ఎస్?

ముంబై : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి గులాబీ పార్టీ దూరమైంది. గులాబీ పార్టీ పోటీ చేయడం లేదన్న సంకేతాలు ఇవ్వడంతో మహారాష్ట్రకు చెందిన ఆ పార్టీ నేతలు మహారాష్ట్ర రాజ్యసమితి పేరుతో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు రెడీ అవుతున్నారు. మహారాష్ట్ర పరివర్తన్ ఫ్రంట్ పేరుతో వివిధ రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు ఒక్కటిగా ఎన్నికల బరిలో ఉండాలని నిర్ణయం తీసుకున్నాయి. దీంతో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి.జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని భావించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. తెలంగాణ రాష్ట్ర సమితి పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చారు. ఆ తర్వాత జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోవటంతో ఇక జాతీయ రాజకీయాలపై ఏ మాత్రం ఫోకస్ పెట్టడం లేదని టాక్. మహారాష్ట్ర పై కేసీఆర్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఆ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తామని ఏర్పాట్లు కూడా చేశారు. రైతు సమస్యలే ప్రధాన అజెండాగా ప్రస్తావిస్తూ రైతు సంఘాలను ఏకతాటిపైకి తెచ్చారు.గతంలో గులాబీ పార్టీ మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు చేపట్టింది. నెల రోజుల పాటు జరిగిన ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో దాదాపు 20 లక్షల మంది గులాబీ పార్టీలో చేరారు. ఆ తర్వాత తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమిపాలైంది. మూడోసారి అధికారంలోకి వస్తామని భావించినా.. అధికారం దక్కపోవడంతో కేసీఆర్ జాతీయ రాజకీయాలవైపు చూడటం లేదట.దాదాపు ఏడాదిన్నర పాటు మహారాష్ట్ర రాజకీయాల్లో హల్ చల్ చేసిన మహా గులాబీ నేతలు.. కేసీఆర్ నిర్ణయంతో ఒక్కసారిగా సైలెంట్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల నాటికి కేసీఆర్.. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై నిర్ణయం తీసుకుంటారని భావించినా వారికి నిరాశే ఎదురైంది. బీఆర్ఎస్ లో చేరిన ఎంతో మంది వివిధ పార్టీల నేతల్లో కొందరు ప్రధాన రాజకీయ పార్టీల్లో చేరిపోగా, మరికొందరు ఒకటిగా చేరి మహారాష్ట్ర రాజ్యసమితి పేరుతో పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు టాక్ వినిపిస్తోంది.అదే విధంగా మహా రాజకీయాల్లో రైతు సంఘాల పాత్ర కీలకం కావడంతో రైతు సంఘాల నేతలంతా మహారాష్ట్ర పరివర్తన్ ఫ్రంట్ పేరుతో ఒక్కటయ్యారు. ఫ్రంట్ లో కీలక పాత్ర పోషిస్తూనే 80 నియోజకవర్గాల్లో మహారాష్ట్ర రాజ్యసమితి అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉండాలన్న లక్ష్యంగా అడుగులు వేస్తున్నారట.

దూసుకొస్తున్న 'దానా' తుఫాన్..



దానా తుఫాన్ తీరం వైపు దూసుకొస్తున్నది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న 'దానా' తుఫాన్.. రేపటికి వాయవ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫాన్‌గా రూపాంతరం చెందుతుందని వాతావరణశాఖ అంచనా వేస్తున్నది. ప్రస్తుతం గంటకు 15 కిలో మీటర్ల వేగంతో కదులుతున్న తుఫాన్.. గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము లోపు తీరం దాటే అవకాశం ఉందని, పూరీ-సాగర్ ద్వీపం మధ్య భితార్కానికా, ధమ్రా సమీపంలో తుఫాన్ తీరం దాటుతుందని ఐఎండీ అంచనా వేసింది. ప్రస్తుతానికి పారాదీప్ (ఒడిశా) కి 520 కిలో మీటర్లు.. సాగర్ ద్వీపానికి (పశ్చిమ బెంగాల్) 600 కిలో మీటర్లు, ఖేపుపరా (బంగ్లాదేశ్) కు 610 కిలో మీటర్ల దూరంలో దానా తుఫాన్ కొనసాగుతోంది. దీని ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోని తీర ప్రాంతం వెంట బుధవారం మధ్యాహ్నం నుంచి గంటకు 80-100 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, రేపు రాత్రి నుంచి 100-110 కిలో మీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇదిలావుంటే విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రానికి చెందిన వాతావరణ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తూర్పుమధ్య బంగాళాఖాతంలో 'దానా' తుఫాన్ కొనసాగుతుందని చెప్పారు. రాగల 24 గంటల్లో ఇది తీవ్ర తుఫాన్‌గా మారుతుందన్నారు. ఈ నెల 25న ఉదయం పూరీ-సాగర్ ఐలాండ్స్ మధ్య భితార్కానికా, ధమ్రా సమీపంలో తీరం దాటే ఆవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో అన్ని ప్రధాన ఓడరేవుల్లో రెండో నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. తీరం వెంట బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు.

ఫేక్ కాల్స్ కట్టడి కోసం చట్టం

న్యూఢిల్లీ : గత కొద్దిరోజులుగా అంతర్జాతీయ, దేశీయ విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. ఇటువంటి కాల్స్ రావడంతో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ పరిణామం గత కొద్దిరోజులుగా దేశవ్యాప్తంగా ఆందోళనకరంగా మారింది. ఈ నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. విమానాల రాకపోకలకు సంబంధించి బెదిరింపులకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధమైంది. ఈ క్రమంలో చట్టాలను మార్చడానికి సంబంధిత వర్గాలతో చర్చలు జరుపుతోంది. ఇదే విషయాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. "సంఘవిద్రోహ శక్తులు చేసే పని వల్ల ప్రయాణికుల విలువైన సమయం వృధా అవుతోంది. వారికి సౌకర్యాలు కల్పించడం విమానయాన సంస్థలకు ఇబ్బందికరంగా మారుతోంది. అందువల్లే కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఏర్పడుతోందని" రామానాయుడు వ్యాఖ్యానిం చారు. దేశ వ్యాప్తంగా పలు విమానశ్రాయాల నుంచి వందల కొద్ది విమానాలు అంతర్జాతీయంగా, జాతీయంగా రాకపో కలు సాగిస్తాయి. వీటిల్లో కొన్ని విమానాలకు పదుల సంఖ్య లో బాంబు హెచ్చరికలు వస్తున్నాయి. దీనివల్ల విమానయాన సంస్థలు ఇబ్బంది పడుతున్నాయి. ప్రయాణికులకు చుక్కలు కనిపిస్తున్నాయి. అయితే ఈ బెదిరింపులు ఎవరు చేస్తున్నారు? అవి ఎక్కడి నుంచి వస్తున్నాయి? అనే విషయాలను కనుక్కోవడం అధికారులకు తీరా ఇబ్బందిగా మారింది. అయితే ఇప్పటివరకు వచ్చిన బెదిరింపు కాల్స్ మొత్తం ఫేక్ అని తెలుస్తోంది. ఇదే విషయాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఇలాంటి బెదిరింపులకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. " విమానయాన శాఖకు కఠినమైన ప్రోటోకాల్ ఉంది. విమానాలకు బెదిరింపులు వచ్చినపుడు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అంతర్జాతీయ విధి విధానాలకు అనుగుణంగా నడుచుకోవాల్సి ఉంటుంది.. విమానాల రాకపోకలకు ఆటంకం కలిగించి.. బూటకపు ఫోన్ కాల్స్ చేసే వ్యక్తులు భవిష్యత్తులో ఫ్లైట్ లలో జర్నీ చేయకుండా జీవితకాలం నిషేధం విధించే నిర్ణయాన్ని తీసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నామని" రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు.అక్టోబర్ 14 నుంచి ఇప్పటివరకు సుమారు 100 విమానాలకు ఇలాంటి బెదిరింపు కాల్స్ వచ్చాయి.. ఇప్పటికే కేంద్రమంత్రి సంబంధిత అధికారులతో ఈ వ్యవహారంపై చర్చలు జరిపారు. విమానయాన భద్రతా నిబంధనలను సవరించే అవకాశాన్ని ఆయన పరిశీలిస్తున్నారు. 1982 సేఫ్టీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ చట్టాన్ని సవరించేందుకు పౌర విమానా శాఖ సహాయ మంత్రి రామ్మోహన్ నాయుడు చర్చలు జరుపుతున్నారు. అయితే ఇది ఫేక్ కాల్స్ అయినప్పటికీ.. ప్రయాణికుల భద్రత, క్షణ విషయంలో రాజీ పడబోమని రామానాయుడు చెబుతున్నారు.. శనివారం 30కి పైగా అభిమానులకు బాంబు బెదిరింపు కాల్స్ వచ్చా. ఆదివారం కూడా మరో 24 విమానాలకు అలాంటి కాల్స్ వచ్చాయి. విస్తారా, ఆకాశ ఎయిర్, ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలకు ఇటువంటి బెదిరింపు కాల్స్ వచ్చాయి.

పుష్ప సినిమా సీన్.. కానీ ఆయిల్ ట్యాంకర్‌లో..

బిహార్ : ఎర్రచందనం స్మగ్లింగ్ ప్రధాన కథాంశంగా తెరకెక్కిన చిత్రం పుష్ప. ఈ చిత్రంలో ఎర్రచందనాన్ని అక్రమ రవాణా చేయడం కోసం హీరో వివిధ రకాల మార్గాలను ఎంచుకుంటాడు. పాల వ్యాన్‌లో ఎర్రచందనాన్ని అక్రమ రవాణా చేసే క్రమంలో పోలీసులు, అటవీ శాఖ అధికారుల కళ్లను సైతం హీరో పుష్ప కప్పుతాడు. అయితే దాదాపుగా ఇదే రీతిలో ఆయిల్ ట్యాంకర్‌లో లిక్కర్ స్మగ్లింగ్ చేస్తూ.. ఎక్సైజ్ పోలీసులకు అడ్డంగా దొరికిపోయారీ స్మగ్లర్లు. ఈ ఘటన బుధవారం బిహార్‌లోని ముజఫర్‌పూర్‌లో చోటు చేసుకుంది. హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్‌కు చెందిన ఆయిల్ ట్యాంకర్‌లో భారీగా మందు బాటిళ్లు అక్రమ రవాణా జరుగుతున్నట్లు ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో ముజఫర్‌పూర్‌లోని ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీని ఎక్సైజ్ శాఖ పోలీసులు చ్టేపట్టారు. ఈ సందర్భంగా ట్యాంకర్‌లో ఆయిల్‌కు బదులు మద్యం బాటిళ్ల అట్ట పెట్టెలు భారీగా ఉన్నట్లు ఎక్సైజ్ పోలీసులు కనుగోన్నారు. ఆ క్రమంలో డ్రైవర్‌తోపాటు మద్యం వ్యాపారీ ట్యాంకర్‌ను వదిలి పరారయ్యారు. మద్యం బాటిళ్లను సీజ్ చేసి.. ఆయిల్ ట్యాంకర్‌ను ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ విజయ్ శేఖర్ దుబే వెల్లడించారు. అయితే స్వాధీనం చేసుకున్న మద్యం అరుణాచల్‌ప్రదేశ్‌లో తయారైందని తెలిపారు. అలాగే ఆయిల్ ట్యాంకర్ నాగాలాండ్ రిజిస్ట్రేషన్‌తో ఉందని చెప్పారు. ఇక ఈ మద్యం అక్రమ రవాణా చేస్తున్న స్థానిక వ్యాపారిని గుర్తించామన్నారు. అతడి అరెస్ట్ చేస్తామని స్పష్టం చేశారు. మద్యం బాటిళ్ల కోసం పెట్రోల్ ట్యాంకర్‌లో చిన్నపాటి కంపార్ట్‌మెంట్లను సైతం స్మగ్లర్లు ఏర్పాటు చేశారని వివరించారు.

నకిలీ కోర్టు...

గాంధీనగర్ : నకిలీ ఐపీఎస్, నకిలీ ఇన్ స్పెక్టర్..ఇలా పలురకాల వార్తలను మీరు వినే ఉంటారు.. కానీ, గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో ఓ వ్యక్తి న్యాయమూర్తిగా నటిస్తూ నకిలీ కోర్టును నడుపుతున్నాడు.. ఒకటి రెండేళ్లు కాదు.. ఏకంగా ఐదేళ్లుగా ఇలానే నకిలీ కోర్టును నడుపుతున్నాడు. ఆ సమయంలో కోట్లాది విలువైన వివాదాస్పద భూములకు సంబంధించిన కేసులలో ఆదేశాలు జారీ చేశాడు. కేసుల పరిష్కారానికి ఖాతాదారుల నుంచి పెద్దమొత్తంలో ఫీజులు వసూళ్లు చేసేవాడు. ఇటీవల ఇతగాడి గుట్టురట్టు కావడంతో పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ కోర్టునే నడిపిన వ్యక్తిపేరు మోరిస్ శామ్యూల్.ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే కోర్టు తరహాలోనే ఐదేళ్లుగా మోరిస్ శామ్యూల్ కోర్టును నడుపుతూ ప్రజలను మోసం చేస్తూ వచ్చాడు. నకిలీ కోర్టులో మోరిస్ ప్రజల కేసులకు సంబంధించిన వాదనలు విని.. ఆపై ట్రిబ్యునల్ అధికారిగా ఉత్తర్వులు జారీ చేసేవాడు. ఈ సమయంలో కోర్టు సిబ్బంది, న్యాయవాదులు అతనితో అక్కడ నిలబడి ఉండేవారు. తద్వారా ప్రజలుసైతం ఇది నిజమైన కోర్టేనని నమ్మారు. ఈ విధంగా మోరిస్ సుమారు 11 కేసుల్లో అతనికి అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేశాడు.అహ్మదాబాద్ లోని భదర్ లోని సిటీ సివిల్, సెషన్స్ కోర్టు రిజిస్ట్రార్ హార్ధిక్ దేశాయ్ కారణంగా నకిలీ కోర్టు, నకిలీ న్యాయమూర్తి మోరిస్ శామ్యూల్ క్రిస్టియన్ మోసం బట్టబయలు అయింది. కరంజ్ పోలీస్ స్టేషన్ లో నిందితుడిపై కేసు నమోదు చేశారు.2019లో ప్రభుత్వ భూమికి సంబంధించి తన క్లయింట్ కు అనుకూలంగా శ్యామూల్ ఉత్తర్వులు ఇచ్చాడు. ఆ తరువాత ఆ భూమి రెవెన్యూ రికార్డుల్లో తన క్లయింట్ పేరును చేర్చాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశాడు. ఈ ఉత్తర్వులను అమలు చేయాలని కోరుతూ శామ్యూల్ మరొక న్యాయవాది ద్వారా సిటీ సివిల్ కోర్టులో అప్పీల్ చేశాడు. తాను జారీ చేసిన నకిలీ ఉత్తర్వులను కూడా ఈ పిటిషన్ కు జత చేశాడు. ఆ ఉత్తర్వులు నకిలీవని కోర్టు రిజిస్ట్రారు గుర్తించడంతో శామ్యూల్ బండారం బయటపడింది. మోరిస్ శామ్యూల్ క్రిస్టియన్ ను పోలీసులు అరెస్టు చేశారు.

బ్రిక్స్‌లో చేరేందుకు

30 దేశాలు ఆసక్తి చూపుతున్నాయ్

రష్యాలోని కజాన్‌లో బ్రిక్స్ 16వ శిఖరాగ్ర సమావేశాలు కొనసాగుతున్నాయి. సదస్సు రెండోరోజు ప్లీనరీ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సదస్సులో తొలుత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మాట్లాడుతూ.. బ్రిక్స్ కూటమిలో చేరడానికి 30 దేశాలు ఆసక్తిగా ఉన్నాయని చెప్పారు. అయితే కూటమి విస్తరణ కోసం ఎవరినిపడితే వారిని చేర్చుకోదల్చుకోలేదని, సమర్థంగా పని చేయడాన్ని దృష్టిలో పెట్టుకొనే గ్రూపు విస్తరణపై చర్చిస్తామని తెలిపారు.

అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధినేత జీ జిన్‌పింగ్, ఐరాస సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ తదితర ప్రపంచ నేతలు ఆ వేదిక వద్దకు చేరుకున్నారు. రష్యాలోని కజాన్ నగరంలో బ్రిక్స్ సదస్సు జరుగుతుంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ బ్రిక్ సమ్మిట్ -2024 కోసం రష్యాకు వెళ్లారు. మోదీకి రష్యాలో ఘన స్వాగతం లభించింది. తాను బస చేస్తున్న హోటల్ కు చేరుకున్న మోదీకి ప్రవాస భారతీయులు త్రివర్ణ పతాకాలతో సాదర స్వాగతం పలికారు. అక్కడే వారితో కొద్దిసేపు ఆయన సంభాషించారు. కాసేపటి తరువాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా అలింగనం చేసుకున్నారు. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ కూడా ఈ సమ్మిట్ కు హాజరయ్యారు. అయితే, మోదీ, జిన్‌పింగ్ మధ్య అధికారికంగా ద్వైపాక్షిక భేటీ ఉంటుందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ విలేకరులకు ధ్రువీకరించారు.తూర్పు లడఖ్ లోని వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసీ) పై 2020 నుంచి కొనసాగుతున్న వివాదానికి స్వస్తి పలుకుతూ ఇరు దేశాల మధ్య తాజాగా ఓ ఒప్పందం కుదిరింది. చైనా రాయబారులు మంగళవారం భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులతో సమావేశం అయ్యారు. ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ కీలక గస్తీ ఒప్పందం అమలుకు భారత్ తో కలిసి పనిచేస్తామని చైనా విదేశాంగ మంత్రి లిన్ జియాన్ పేర్కొన్నారు. దీంతో బ్రిక్స్ లో జరిగే ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ల అధికారిక ద్వైపాక్షిక భేటీలో తాజా ఒప్పందంపై చర్చ జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.గతేడాది 2023లో దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా మోదీ, జీ జిన్‌పింగ్ మధ్య చివరి భేటీ జరిగింది. దీనికి ముందు 2020 సంవత్సరంలో ఇద్దరు నేతలు జీ-20 సమ్మిట్ లో కలుసుకున్నారు. అయితే, జీ-20 సమ్మిట్ లో ఇద్దరు నేతల మధ్య ఎలాంటి ద్వైపాక్షిక సమావేశం జరగలేదు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సత్సంబంధాలు నెలకొంటున్న సమయంలో మోదీ, జీ జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక సమావేశం జరిగే అవకాశం ఉంది. అదే జరిగితే ఐదేళ్ల తరువాత అధికారికంగా ద్వైపాక్షిక సమావేశం జరిగినట్లవుతుంది.

భారత్‌లోనే పోషకాహార లోపం

న్యూఢిల్లీ: డబ్ల్యూహెచ్ఓ సూచించినట్లుగా 6-23 నెలల వయస్సు గల 77 శాతం మంది పిల్లలకు(భారత్) పౌష్టికాహారం అందట్లేదని ఓ అధ్యయనం పేర్కొంది. దేశంలోని మధ్య ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉందని చెప్పింది. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఇది మరీ అధికంగా ఉందని చెప్పింది. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను అంచనా వేయడానికి కనీస ఆహార వైవిధ్యం స్కోర్‌ను ఉపయోగించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచిస్తోంది. తల్లిపాలు, గుడ్లు, చిక్కుళ్ళు, గింజలతో సహా పోషకాలు కలిగిన ఇతర ఆహార పదార్థాలు అందని వారిని అధ్యయనంలో చేర్చింది. 2019-21 నుండి జాతీయ కుటుంబ, ఆరోగ్య సర్వే డేటాను విశ్లేషించడం ద్వారా, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌తో పరిశోధకులు ఓ విషయాన్ని కనుగొన్నారు. దేశంలో కనీస ఆహార వైవిధ్య వైఫల్యం మొత్తం రేటు 87.4 శాతానికి పడిపోయిందని కనుగొన్నారు. 2005-06 డేటాను ఉపయోగించి ఈ గణాంకాలు చేశారు. భారత్లో పోషకాహార లోపం ఎక్కువగా (75 శాతం పైన) ఉందని నేషనల్ మెడికల్ జర్నల్ ఆఫ్ ఇండియాలో ప్రచురితమైంది. ఈ బృందం 2019-21 నుంచి 2005-06 నుండి డేటాను పోల్చి చూసింది. ఇందులో పిల్లల ఆహార అలవాట్లను కూడా పరిశీలించింది. పోషకాహార లోపం ఉన్నప్పటికీ దేశీయంగా గుడ్ల వినియోగం బాగా పెరిగింది. ఎన్ఎఫ్‌హెచ్ఎస్-3లో 5 శాతంగా ఉన్న వినియోగం ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5లో 17 శాతానికి పైగా పెరిగింది. అయితే చిక్కుళ్ళు, గింజల వినియోగం 2005-06లో దాదాపు 14 శాతం నుండి 17 శాతానికి(2019-21) పెరిగింది. విటమిన్ ఎ అధికంగా ఉండే పండ్లు, కూరగాయల వినియోగం 7.3 శాతం, మాంసాహారం వినియోగం 4 శాతం పెరిగింది. అయినప్పటికీ, తల్లిపాలు, పాల ఉత్పత్తుల వినియోగం ఎన్ఎఫ్‌హెచ్ఎస్-3లో 87, ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5లో 85 శాతం నుంచి వరుసగా 54, 52 శాతానికి పడిపోయింది. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వాలు చొరవ తీసుకుని పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు.

అన్ని రంగాల్లో వైఫల్యం.. అన్ని వర్గాల్లో ఆగ్రహం!

-మొదటిపేజీ తరువాయి

సమాజంలోని ప్రతి సెక్షన్ ఆందోళన బాటలోనే ఉన్నారని కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు.

ఐదు డీఏలు పెండింగ్‌లో ఉంచడం ఏంటి..? ఇంత అన్యాయం ఎప్పుడైనా ఉందా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కనీసం కలిసి మాట్లాడటానికి అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వకుండా ఉద్యోగ సంఘాలను అవమానించడం భావ్యమా..? విన్నపాలు వినే తీరికకూడా లేదా ఈ ముఖ్యమంత్రికి..? అని నిలదీశారు.

కొత్త పీఆర్‌సీ వేసి ఆరు నెలల్లోనే సిఫారసులు అమలు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించింది వాస్తవం కాదా..? 11 నెలలు గడిచినా రెండో పీఆర్సీ నివేదికను ఎందుకు తెప్పించుకోలేదు..? సీపీఎస్ రద్దు చేసి.. ఓల్డ్ పెన్షన్ స్కీం తిరిగి తెస్తామని మాటిచ్చి.. ఇప్పుడు బెల్లం కొట్టిన రాయిలా కూర్చుంటే ఎట్లా..? తెలంగాణ ఉద్యమంలో.. స్వరాష్ట్ర ప్రగతిలో కీలక భూమిక పోషించిన ఉద్యోగ వర్గాల సమస్యలను పట్టించుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి నిదర్శనం..! అని కేటీఆర్ మండిపడ్డారు.

నెలల తరబడి జీతాల్లేక చిరుద్యోగులు%ా% కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది అల్లాడిపోతున్నారు..! ఆశాలు.. అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలకు దిక్కుమొక్కు లేదు..! ఏఈవోల పనిభారం బాధ.. ఆవేదన వినకుండా వందల మందిని ఏకపక్షంగా సస్పెండ్ చేయడం దుర్మార్గం..!

ఉద్యోగుల మీద కక్ష కట్టడం మంచిది కాదు.. వాళ్ల సమస్యల పరిష్కారం మీద దృష్టి పెట్టండి..! అని కేటీఆర్ తెలిపారు.

కొండా సురేఖ వ్యాఖ్యలతో నా పరువు, ప్రతిష్ట దెబ్బతిన్నాయి.. కోర్టులో కేటీఆర్

హైదరాబాద్ : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలతో తన పరువు, ప్రతిష్ట దెబ్బతిన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కొండా సురేఖపై దాఖలు చేసిన పరువు నష్టం కేసులో కేటీఆర్ వాంగ్మూలాన్ని 30 నిమిషాల పాటు నమోదు చేసింది నాంపల్లి స్పెషల్ కోర్టు.

కోర్టులో కేటీఆర్ వాంగ్మూలం..

సుదీర్ఘకాలం పాటు ప్రజా జీవితంలో ఉన్న నాకు కొండా సురేఖ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం కలిగించాయి. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఏమిటి అని, వాటి గురించి వివరాలు చెప్పగలరా అని కేటీఆర్‌ను జడ్జి ప్రశ్నించారు. అయితే ఒక మహిళ పట్ల తనకున్న గౌరవం నేపథ్యంలో%ా% కొండా సురేఖ సాటి మహిళ సమంతతో పాటు నాపై చేసిన అతినీచమైన అభ్యంతరకరమైన వ్యాఖ్యలను తిరిగి చెప్పడం ఇష్టం లేదని కేటీఆర్ అన్నారు. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల తాలూకు పూర్తి రాతపూర్వక ఫిర్యాదును మీ ముందుంచానని కేటీఆర్ తెలిపారు. ఆమె వ్యాఖ్యలను నేరుగా నేను తన నోటితో చెప్పలేను అని కోర్టుకు విజ్ఞప్తి చేశారు కేటీఆర్. ఒక బాధ్యత కలిగిన మంత్రి పదవిలో ఉన్న కొండా సురేఖ కుట్రపూరితంగా తనపై అసత్యపూరిత వ్యాఖ్యలు చేశారన్న కేటీఆర్. బాధ్యత గల పదవిలో ఉన్న మహిళా మంత్రి నా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారు. డ్రగ్ అడిక్ట్ అని, రేవ్ పార్టీలు నిర్వహిస్తానని కొండా సురేఖ వ్యాఖ్యానించారు. సాక్షులు దాసోజు శ్రవణ్, బాల్క సుమన్, సత్యవతి రాథోడ్.. 18 ఏండ్లుగా నాకు తెలుసు. కొండా సురేఖ వ్యాఖ్యలను టీవీలో చూసి వాళ్లు నాకు ఫోన్ చేసి చెప్పారు. సురేఖ వ్యాఖ్యలతో నా పరువు, ప్రతిష్ట దెబ్బతిన్నాయి. నాతో పాటు బీఆర్ఎస్ పార్టీకి నష్టం చేయాలని కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని కేటీఆర్ తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. ఈ కేసులో తదుపరి విచారణను ఈ నెల 30వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.

నిషేధిత జాబితాలోకి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు

-మొదటిపేజీ తరువాయి

శివారులోని చాలా పంచాయతీలలో లేఅవుట్లు వేశారు. ఇందులో బాలాపూర్, కమ్మగూడ, మన్నెగూడ, ఆదిభట్ల, మంగళపల్లి, అబ్దుల్లా పూర్ మెట్, గుర్రం గూడ, నాదర్ గుల్, తుర్క యాంజల్, వంటి గ్రామాలలో వందలాదిగా పంచాయతీ లేఅవుట్లు పుట్టుకొచ్చాయి. అయితే వీటిని హెచ్ఎండిఏ ఏర్పడక ముందే ఏర్పాటు చేశారు. ఆపై విక్రయించారు కూడా. హెచ్ఎండిఏ తెరపైకి వచ్చిన తర్వాత ఈ లేఅవుట్లలో చాలా వరకు క్రమబద్ధీకరించారు. ఇందులో ఏకంగా భారీ భవంతులు నిర్మించారు. నగరం విస్తరించడంతో ఇవన్నీ కూడా అత్యంత విలువైనవిగా మారాయి. అయితే ఇందులో కొన్ని లేఅవుట్లను క్రమబద్ధీకరించలేదు. ఇందులో ఫ్లాట్లను కొనుగోలు చేసిన వారు గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో వారు కొనుగోలు చేసిన భూములు నిషేధిత జాబితాలోకి వెళ్లిపోయాయని వార్తలు రావడంతో ఆందోళన చెందుతున్నారు. సామాజిక మధ్యమాలలో వీటిపై విస్తృతంగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో.. కొనుగోడు దారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. హెచ్ఎండీఏ అధికారులు ఈ లేఅవుట్లను “ఏపీ రిజిస్ట్రేషన్ చట్టం” ప్రకారం నిషేధిత జాబితాలో చేర్చారు. సెక్షన్ 22 ఏ (1)(ఈ) కింద బ్లాక్ లిస్ట్ లో పెట్టామని అధికారులు పేర్కొన్నారు. ఈ జాబితాలో ఉన్న భూములు, లే అవుట్లను ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేయదు. పైగా ఆ సర్వే నెంబర్లలో ఆస్తిని ఎవరైనా కొనుగోలు చేసి.. రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అధికారుల వద్దకు వస్తే అడ్డగించడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. అనధికారిక లే అవుట్లను.. వివాదాలు ఉన్న భూములను రిజిస్ట్రేషన్ చేయకుండా ఉండడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఎందుకంటే ఇలాంటి లేఅవుట్ల వల్ల భూవివాదాలు పెరిగిపోతుండడం.. కోర్టులలో కేసులు నడుస్తుండడం వల్ల ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో భూముల యజమానులు భయపడిపోతున్నారు. ఎల్ఆర్ఎస్ చేసుకునేందుకు కూడా అవకాశం లేకపోవడంతో వారంతా ఆందోళనలో కూరుకు పోయారు. మరి దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.

GOVERNMENT OF TELANGANA
LRS 2020

నగరంలో అక్రమ కట్టడాల మాటేంటి

హైడ్రా స్పీడ్ తగ్గిందా? లేక తెర వెనుక పని చేసుకుంటూ పోతోందా? రెండు వారాలుగా హైదరాబాద్‌లో హైడ్రా ఎందుకు సైలెంట్ అయ్యింది? నగరంలో అక్రమ కట్టడాల మాటేంటి? ఇలా రకరకాల ప్రశ్నలు చాలా మందిని వెంటాడుతున్నాయి.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకొచ్చింది హైడ్రా వ్యవస్థ. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ పేరుతో వచ్చింది. మొదట్లో యమ దూకుడు ప్రదర్శించింది. ఆ తర్వాత మెల్ల మెల్లగా సైలెంట్ అయిపోయింది. ఇందుకు కారణమేంటి?హైడ్రా తన చర్యలను వేగవంతం చేస్తోంది. ఇప్పటివరకు కూల్చిన వ్యర్థాలను తొలగించిన నిర్మాణదారుణలకు నోటీసులు ఇచ్చింది. రెండు నెలల కిందట అంటే ఆగస్టు 14న నిజాంపేట్ ఎర్రకుంట చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన ఐదు అంతస్తుల భవనాలను మూడింటిని నేల కూల్చింది. హైడ్రా తన పని తాను చేసుకుపోయింది.వ్యర్థాల్లో ఉన్న ఐరన్‌ను తీసుకెళ్లారు. వ్యర్థాలను అక్కడే వదిలేసి సైలెంట్ అయ్యారు నిర్మాణదారులైన బిల్డర్లు. ఈ వ్యవహారంపై హైడ్రా దృష్టి పెట్టింది. కూల్చిన వ్యర్థాలను తొలగించాలంటూ నోటీసులు జారీ చేసింది. ప్రస్తుతం ఎర్రకుంట చెరువులో ఉన్న వ్యర్థాలను తొలగిస్తోంది హైడ్రా. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు నాలాలపై హైడ్రా దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. రీసెంట్‌గా సిటీలో వర్షం పడినప్పుడు పలు ప్రాంతాలను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. నాలాలను పరిశీలించారు.. వాటిలో చాలా వరకు చెత్త చెదారంతో మూసుకుపోయాయి. దానిపై అక్రమ షాపులు వెలిశాయి.అలాగే ట్రాఫిక్ జామ్ అవుతున్న ఏరియాల్లో ఫుట్‌పాత్‌లపై ఫోకస్ చేసినట్టు తెలుస్తోంది. నాలాలపై ఉన్న అక్రమ నిర్మాణాలు తొలగించి, అక్రమ కట్టడాలు అడ్డుకోగలిగితే ఎలాంటి వరదలు వచ్చినా కొంతలో కొంత హైదరాబాద్ సేఫ్ అవుతుందని అంటున్నారు సామాన్యులు.

జీవన్ రెడ్డి ఆవేదనతో మాట్లాడుతున్నారు

-మొదటిపేజీ తరువాయి

ఘటన జరిగిన వెంటనే జీవన్ రెడ్డితో మాట్లాడానని చెప్పారు. జీవన్ రెడ్డి ఆవేదనతో మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. కొత్తగా వచ్చిన నాయకులు పాత నాయకులను కలుపుకోవాలని సూచించారు. జగిత్యాలలోనే కాదు ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి సమస్యలు ఉన్నాయని చెప్పారు.

నేనూ కాంగ్రెస్ నాయకుడినే అని చెప్పుకోవాల్సిన దుస్థితి వచ్చింది

ఎమ్మెల్సీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి ఇవాళ మరోసారి తన ఆవేదన వెల్లగక్కారు. కాంగ్రెస్ పార్టీపై తనకు ఎలాంటి కోపం లేదని.. ఇది తనకు సొంతిల్లు లాంటిదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో తనకు నాలుగు దశాబ్దాల అనుబంధం ఉందని.. కానీ ఇప్పుడు తన అనుభవమే ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఒక అశక్తుడిలా మారిపోయానని.. నాలుగు నెలలుగా అవమానాలకు గురువుతున్నానని బయటపెట్టారు. నేనూ కాంగ్రెస్ నాయకుడినే అని చెప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోయారు.

కాంగ్రెస్ పార్టీలో కొంతకాలంగా జరుగుతున్న పరిణామాలు తీవ్ర అసంతృప్తి కలిగిస్తున్నాయని జీవన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ విధానాలకు ఫిరాయింపులు వ్యతిరేకమని తెలిపారు. బీఆర్ఎస్ నుంచి చేరిన వారిపై అనర్హత వేటు వేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఫిరాయింపులు మంచిది కాదని హైకమాండ్‌కు చెప్పానని పేర్కొన్నారు. ఇక దానిపై నిర్ణయం పార్టీ ఇష్టమేనని తెలిపారు. ఫిరాయింపులపై తన నిర్ణయం మాత్రం మారదని స్పష్టం చేశారు.

ఫిరాయింపుల కారణంగా బీఆర్ఎస్ ఎవరో.. కాంగ్రెస్ ఎవరో అర్థం కావడం లేదని జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అసలైన కాంగ్రెస్ నేతలు కూడా తాము కాంగ్రెస్సే అని చెప్పుకోవాల్సిన దుస్థితి వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజారిటీ ఉందని తెలిపారు. ఎంఐఎంను మినహాయించినా కాంగ్రెస్ సుస్థిరంగానే ఉంటుందని పేర్కొన్నారు. కాబట్టి కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వేటు వేయాలని కోరారు. పార్టీ ఫిరాయిస్తే సస్పెండ్ చేయాలని చట్టంలోనూ ఉందని గుర్తుచేశారు.

మాదే అసలైన కాంగ్రెస్ కుటుంబం: సంజయ్‌కుమార్

జగిత్యాలలో తమదే అసలైన కాంగ్రెస్ కుటుంబం అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ స్పష్టం చేశారు. ఇదే జీవన్ రెడ్డి ఎన్టీఆర్ మంత్రి వర్గం నుంచి బయటకు వచ్చేసి నాదెండ్ల భాస్కర్‌రావు మంత్రివర్గంలో చేరి ఇంకో పార్టీతో కలవలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో తనకు అవకాశాలు రాకపోవడంతోనే బీఆర్ఎస్ నుంచి పోటీ చేయాల్సి వచ్చిందని సంజయ్‌కుమార్ తెలిపారు. తాను ఇంకా కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోలేదని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నానని పేర్కొన్నారు. దానికి జీవన్ రెడ్డి పదే పదే పార్టీ ఫిరాయింపులు అని మాట్లాడటం సమంజసం కాదని సూచించారు. జీవన్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసమే మాట్లాడుతున్నారని విమర్శించారు.

గత ఏడాది కంటే తగ్గిన రాబడి

-మొదటిపేజీ తరువాయి

రాబడి తగ్గుతుండడం ఆందోళనకరమే. ఆదాయం కోసం భూములను విక్రయించడం, తనఖా పెట్టి రుణాలు తీసుకోవడం, భూముల మార్కెట్ విలువలు, మద్యం ధరల పెంపు వంటి మార్గాలు తప్ప.. ఇతర దారులేవీ కనిపించడం లేదు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అంచనా వేసిన బడ్జెట్ రాబడులు కూడా తగ్గుతుండడం ప్రభుత్వాన్ని కలవరపెడుతోంది. సెప్టెంబరు నెల రాష్ట్ర ఆదాయ, వ్యయాలకు సంబంధించి ‘కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)’ బుధవారం నివేదిక విడుదల చేసింది. సెప్టెంబరుతో ఆర్థిక సంవత్సరంలో ఆర్నెల్లు గడిచిపోయినా రాబడులు మాత్రం గత ఏడాదితో పోలిస్తే తగ్గిపోయాయి. గత ఆర్థిక సంవత్సరం (2023–24) తొలి ఆర్నెల్లలో అన్ని రకాల రాబడులు 45.62 శాతం నమోదు కాగా.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024–25)లో మాత్రం 39.41 శాతమే నమోదవడం గమనార్హం. నిరుటి కంటే 6.21 శాతం మేర ఆదాయం తగ్గింది. సాధారణంగా ఏ రాబడి మార్గాన్ని చూసినా.. 10–15 శాతం మేర పెరుగుదల ఉంటుంది. కానీ, ఈసారి కొన్ని రాబడుల్లో తగ్గుదల నమోదైంది. ఈ ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ, మూలధన రాబడుల కింద మొత్తం రూ.2,74,057.64 కోట్లు వస్తాయని అంచనా వేయగా.. సెప్టెంబరు నాటికి రూ.1,08,011.35 కోట్లు (39.41్ర) మాత్రమే సమకూరాయి. ఇందులో అప్పుల రూపంలో తీసుకున్న సొమ్మే 30 శాతం (రూ.32,556.94 కోట్లు) ఉండడం గమనార్హం. గత ఏడాదితో పోలిస్తే పన్ను రాబడి కూడా తగ్గింది. పన్నుల కింద మొత్తం రూ.1,64,397.64 కోట్లు వస్తాయని ఆశించగా.. రూ.68,905.80 కోట్లు (41.91్ర) సమకూరాయి. గత ఏడాది ఇది 43.73 శాతంగా ఉంది.

కేంద్ర గ్రాంట్లు నయాపైసా రాలే..

కేంద్ర గ్రాంట్లు, కాంట్రిబ్యూషన్ల కింద సెప్టెంబరులో నయా పైసా విడుదల కాలేదు. ఈ పద్దు కింద ఏడాదిలో రూ.21,636.15 కోట్లను ఇస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆగస్టు నాటికి రూ.2,447.03 కోట్లు సమకూరాయి. సెప్టెంబరులో మాత్రం పైసా కూడా విడుదల చేయలేదు. ఇక రాష్ట్ర పన్నేతర రాబడి కాస్త ఊరటనిచ్చింది. ఒక్క సెప్టెంబరులోనే దీని కింద రూ.2,652 కోట్లు సమకూరాయి. ఏప్రిల్‌లో రూ.354 కోట్లు, మేలో 373 కోట్లు, జూన్‌లో 271 కోట్లు, జూలైలో 256 కోట్లు, ఆగస్టులో 192 కోట్లు సమకూరగా.. సెప్టెంబరులో మాత్రం ఏకంగా రూ.2,652 కోట్లు రావడం విశేషం. ఈ ఆరు నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల వ్యయాల కింద మొత్తం రూ.1,01,131.57 కోట్లను ఖర్చు చేసింది.

“తాటాకు చప్పళ్లకు భయపడేది లేదు.

-మొదటిపేజీ తరువాయి

భయపడేది లేదు. రాజకీయంగా ఎదుర్కోలేక నోటీసులా.. విమర్శలకు నోటీసులే సమాధానమా.. అయితే నీకు నోటీసులు పంపుతా... కాచుకో. నువ్వు సుద్దపూస అనుకుంటున్నవా.. నన్ను అవమానిస్తూ మాట్లాడితేనే బదులిచ్చిన. మాటకు మాట... నోటీసుకు నోటీసుతోనే జవాబిస్తా” అంటూ స్ట్రాంగ్ ఆన్సర్ ఇచ్చారు. మాజీ మంత్రి కేటీఆర్ తనకు లీగల్ నోటీసు పంపినట్లు మీడియాలో చూసినట్లు తెలిపారు. లీగల్ నోటీసుతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవరూ లేరన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీస్ ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోందని... తాటాకు చప్పళ్లకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తనపై తొలుత వ్యక్తిగత ఆరోపణలు చేసి అవమానించింది కేటీఆరే అని చెప్పుకొచ్చారు. అందుకు బదులుగానే మాట్లాడినట్లు తెలిపారు. ఆయన సుద్దపూస అనుకుంటున్నాడేమో.. ఆయన భాగోతం ప్రజలకు తెలుసు అంటూ అంటూ కేటీఆర్‌పై సెటైర్ విసిరారు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఏం జరిగిందో, ఆ కేసులను ఏ విధంగా నీరుగార్చారో తెలుసన్నారు. ఇప్పటి వరకు మాటకు మాటతోనే బదులిచ్చానని.. లీగల్ నోటీసులకు నోటీసులతోనే బదులిస్తానని వెల్లడించారు. “ మేం చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించే వ్యక్తులం... చట్టం, న్యాయం ప్రకారం కూడా ముందుకు వెళతాం” అని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం కేంద్రమంత్రి బండి సంజయ్ పత్రికా ప్రకటనను విడుదలచేశారు.

కేటీఆర్ లీగల్ నోటీసు ఇదే..

కేంద్రమంత్రి బండి సంజయ్‌కు మాజీ మంత్రి కేటీఆర్ లీగల్ నోటీసులు ఇచ్చారు. తన పరువుకు నష్టం కలిగేంచేలా వ్యాఖ్యలు చేశారని .. వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తప్పదని హెచ్చరించారు. అక్టోబర్ 19న బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. తనపై తప్పుడు ఆరోపణలు చేశారని కేటీఆర్ తన నోటీసుల్లో పేర్కొన్నారు. తాను డ్రగ్స్ తీసుకుంటానని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డానని నిరాధారణ ఆరోపణలు చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తన తండ్రి కేసీఆర్ పేరును కూడా కేంద్రమంత్రి ప్రస్తావరించారని నోటీసుల్లో పేర్కొన్నారు. బండి సంజయ్ కామెంట్స్ తన వ్యక్తిత్వాన్ని అవమానపరిచేలా, ప్రతిష్టను దిగజార్చేలా ఉన్నాయన్నారు. తాను డ్రగ్స్ తీసుకుంటానని, ఫోన్ ట్యాపింగ్ చేశానని, కేసుల నుంచి తప్పించుకోవటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రహస్యంగా కలిసిపోయానంటూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను నిరూపించాలని మాజీ మంత్రి సవాల్ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇష్టానుసారంగా తన పరువుకు భంగం కలిగించే వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు విస్తృతంగా మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయబడ్డాయని దీని కారణంగా ప్రజలు తనను తప్పుగా అర్థం చేసుకొనే ప్రమాదం ఉందని కేటీఆర్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ సహా డ్రగ్స్ ఆరోపణలను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు.

కషాయంలో టెన్షన్

-మొదటిపేజీ తరువాయి

ఎలాంటి యాక్టివిటీస్ లేకపోవడంతో హైకమాండ్ ఇచ్చిన టార్గెట్ ను రీచ్ అవ్వడం రాష్ట్ర నాయకత్వానికి సవాలుగా మారింది.బీజేపీ రాష్ట్ర నాయకత్వం మొదట్లో మెంబర్ షిప్ డ్రైవ్ ను ఉత్సాహంగానే ప్రారంభించింది. కానీ అనుకున్న స్థాయిలో మద్దతు లభించడం లేదనే చర్చ జరుగుతుంది. నేతల నుంచి పూర్తి స్థాయిలో సహకారం లేకపోవడంతో నేటికీ దాదాపు 23 లక్షల సభ్యత్వాలు మాత్రమే చేయించగలిగారు. తెలంగాణలో బీజేపీ చేపట్టిన సబ్యత్వ నమోదు డ్రైవ్ ద్వారా మొత్తం 25 లక్షల సభ్యత్వాలు నమోదైనట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గత నెల 8న నుంచి ఈ మెంబర్‌షిప్ ప్రక్రియ ప్రారంభమైంది. వాస్తవానికి ఈ డ్రైవ్ ను సెప్టెంబర్ 2 నుంచే ప్రారంభించాలని పార్టీ భావించినా భారీ వర్షాల నేపథ్యంలో వాయిదా వేసింది. గత నెల 8న కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి దాన్ని ప్రారంభించారు.అప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 23 లక్షల వరకు సభ్యత్వాలు నమోదవ్వగా అందులో 16 లక్షలు నేరుగా మరో 7 లక్షలకు పైగా సభ్యత్వాలు మిస్డ్ కాల్ ద్వారా వచ్చినట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. సభ్యత్వ నమోదుకు కమలం పార్టీ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ప్రభారీల పేరుతో ఇన్చార్జులను నియమించింది. అయినా సకాలంలో సగం లక్ష్యాన్ని కూడా రీచ్ కాకపోవడంతో అధిష్టానం గడువు పొడిగించింది. ఇప్పుడా గడువు కూడా నాలుగు రోజుల్లో ముగియనుంది. కాని సగం సభ్యత్వాలు కూడా కంప్లీట్ అవ్వకపోవడంపై పార్టీ హైకమాండ్ ఆగ్రహంగా ఉందంటున్నారు. తెలంగాణలో పర్యటించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా.. సభ్యత్వ నమోదు కంప్లీట్ అవ్వకపోవడంపై అసహనం వ్యక్తంచేశారు. మరో 15 రోజులు డెడ్ లైన్ విధించి వెళ్లారు. 15 రోజుల తర్వాత మరోసారి రివ్యూ నిర్వహిస్తానని, అప్పటి వరకు కంప్లీట్ అవ్వాలని స్పష్టంచేశారు. ఆ డెడ్ లైన్ ముగిసినా దాదాపు 20 లక్షల సభ్యత్వాలే చేయడంపై హైకమాండ్ సీరియస్‌గా ఉన్నట్టుగా తెలుస్తోంది. దీంతో ఈ గడువును మరోసారి పొడిగించారు. ఈనెల 24 వరకు కంప్లీట్ చేయాలని ఆదేశించారు. అంటే మరో 3 రోజులు మాత్రమే మిగులుంది.ఇంత తక్కువ సమయంలో ఇంకా 30 లక్షల సభ్యత్వాలు చేయడం సాధ్యమేనా..? అనే సందేహాలు పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతున్నాయి. ఆ క్రమంలో తొలుత నిమమించిన ఇన్చార్జులకు అదనంగా తెలంగాణలోని అన్ని జిల్లాలకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, పార్టీలో కీలక నేతలకు మెంబర్‌షిప్ బాధ్యతలు అప్పగించారు. కానీ అందులో కొందరు ఇన్చార్జులుపట్టించుకోకపోవడం, పట్టించుకున్నా రాష్ట్ర నాయకత్వం వారి మాట వినకపోవడం, నేతల మధ్య సమన్వయ లోపాలు, రోజు ఏదోక పంచాయితీతో రచ్చచేయడం వంటి అంశాలు సభ్యత్వ నమోదుకు అడ్డంకులయ్యాయని తెలుస్తోంది.అందుకే వారిని తొలగించి కొత్త సమష్యను తెచ్చిపెట్టుకోవడం కన్న పాత కమిటీని అలాగే కొనసాగించి అదనంగా కీలక నేతలకు సభ్యత్వ నమోదుపై సమీక్షలు చేపట్టాలని ఆయ జిల్లాల బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం.

ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే

విద్యార్థుల చదువులు ఎట్లా సిఎం గారు?

విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం

ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల పై ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదు

ప్రభుత్వాలు మారినా విద్యార్థుల జీవితాలు మారటం లేదు

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు రెడ్డి

AISF ఛలో కలెక్టరేట్
ఆధ్వర్యంలో
All India Students Federation
Sangareddy Dist Council



(శుభ తెలంగాణ /సంగారెడ్డి) తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయడానికి నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులు చదువుకునేది ఎట్లా అని,ఫీజు బకాయిల విడుదల పై అనాడు రేవంత్ రెడ్డి చెప్పింది ఏంది నేడు చేస్తున్న జాప్యం ఏంటని ఫీజు బకాయిలను 27లోపు విడుదల చేయకపోతే చలో ఇందిరాపార్క్ నిర్వహిస్తామని వేలాది మంది విద్యార్థుల తో హైదరాబాద్ దిగ్బంధనం చేస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు రెడ్డి హెచ్చరించారు.బుధవారం ఏఐఎస్ఎఫ్ సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.విద్యార్థులతో కలిసి ఐటిఐ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ కలెక్టరేట్ గేటు ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఏవో పరమేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత మూడు విద్యాసంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదల లేక విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఇబ్బందులు, సిబ్బందికి జీతాలు ఇవ్వలేక భవన కిరాయిలు చెల్లించలేక ప్రైవేట్ డిగ్రీ,పీజీ ఇంజనీరింగ్ ఫార్మసీ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటూన్నాయని గత మూడు సంవత్సరాల నుండి ఫీజుబకా యిలు విడుదల కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకో లేక ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు నాలుగు రోజులు బంద్ చేసిన ప్రభుత్వం విడుదల చేయకుండా పెడచెవిన పెట్టడం సిగ్గు చేటనీ,గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుంది అని మాట్లాడి కాం గ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పిన ఆనాటి పీసీసీ అధ్యక్షుడు, నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్న ఇప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని విద్యాశాఖ కూడా తన వద్దే పెట్టుకున్న విద్యాశాఖ కి నిధులు కేటాయించి విద్యార్థులకు ఖర్చు చేయడం లో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని,రాష్ట్రంలో అనేక రకాల ఖర్చులు చేస్తూ అనేక చెల్లింపులు చేస్తున్న ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయడంలో చేస్తున్న నిర్లక్ష్యం సరికాదని వెంటనే ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు టోకెన్ ఇచ్చినవి కాకుండా పెండింగ్ లో ఉన్న బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేయాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయిల విడుదల అయ్యే వరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని చలో సచివాలయం నిర్వహిస్తామని దత్తు రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇసాక్, అశోక్, ప్రసాద్,ప్రవీణ్,లింగం తదితరులు పాల్గొన్నారు

ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోని సమస్య...

పంచాయతీ కార్మికులు పరిష్కరించారు..!!

-అధ్వానంగా జిల్లా ఆర్ అండ్ బి రోడ్లు..

-ప్రమాద బారిన పడుతున్న వాహనదారులు..

-పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు

వికారాబాద్, శుభ తెలంగాణ: జిల్లాలో రోడ్ల పరిస్థితి ఎక్కడ చూసినా చాలా అధ్వానంగా మారాయి. ఇందుకు నిదర్శనం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని మమ్మదాన్ పల్లి పై నుండి సదాశివపేట కు వెళ్లే ఆర్ అండ్ బి, రోడ్డు మమ్మదాన్ పల్లి గ్రామ సమీపాన పూర్తిగా గుంతల మాయంగా మారి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు కొనసాగే ఈ రోడ్డుపై వాహనదారులు గుంతలను గమనించలేక ప్రమాదాలకు గురవుతున్న ఆర్ అండ్ బి అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం ఏమిటని వాహనదారులు మండిపడుతున్నారు.. వాహనదారులకు గుంతలు శాపంగా మారి ప్రమాదాలకు గురవుతున్నారని విషయం తెలుసుకున్న మమ్మదాన్ పల్లి గ్రామ ప్రధాన అధికారి, స్పందించి పంచాయతీ కార్మికులతో, గుంతలలో కంకర, డస్ట్ కలిపి వేయించి వాహనదారులు ప్రమాద బారిన పడకుండా పనులు చేయించారు.. ఇలా జిల్లాలో చాలాచోట్ల ఈ పరిస్థితి దాపురించిందని ప్రజలు ఆర్ అండ్ బి అధికారుల పనితీరుపై మండిపడ్డారు.. సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా గుంతలు ఉన్నచోట వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.



పబ్ కి వెళ్తే... అడ్డంగా బుక్కైనట్టే....

హైదరాబాద్, శుభ తెలంగాణ : ఒంటరిగా పబ్ కు వెళ్తే.. పరిచయం లేకుండానే అమ్మాయిలు పక్కకొస్తున్నారు.. సొల్లు కార్చి.. తీరా జేబులు చూసుకునేసరికి..చెవులు దద్దరిలే మ్యూజిక్. కళ్ళు మిరమిట్లు గొలిపే లైటింగ్.. ఒకరి కాదు ఇద్దరు కాదు.. వందల మంది.. తాగేవాళ్లు తాగుతుంటారు. తూగే వాళ్ళు తూగుతుంటారు. మొత్తంగా అదొక నిషా రాజ్యం. వ్యసనపరులు ఇష్టానుసారంగా వ్యవహరించే మత్తు ప్రపంచం.అలాంటి ప్రపంచంలో అడుగు పెట్టే వాళ్లకు మత్తు లభించే సంగతేమోగాని.. జేబులకు చిల్లు పెట్టే కార్యం మాత్రం దర్జాగా సాగిపోతోంది. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంలో గచ్చిబౌలి, బంజారా హిల్స్, మాదాపూర్ వంటి ప్రాంతాలలో పబ్ లకు కొదవ ఉండదు. పైగా ఈ ప్రాంతాలలో ఐటీ ఉద్యోగులు ఎక్కువగా ఉంటారు. కాస్త విశ్రాంతి పొందాలని పబ్ లకు వెళ్లేవారు నిలువు దోపిడీకి గురికావాల్సి వస్తోంది. పబ్ కు వెళ్ళిన వెంటనే పక్కనే ఒక అందమైన అమ్మాయి పరిచయం లేకపోయినప్పటికీ పలకరిస్తుంది. ఆ తర్వాత ఓ నవ్వు నవ్వి వివరాలను తెలుసుకుంటుంది. తన బాయ్ ఫ్రెండ్ రాలేదని.. ట్రాఫిక్ జామ్ లో చిక్కుకుపోయాడని కల్లబొల్లి కబుర్లు చెప్పి మాటల్లో పెడుతుంది. ఇవన్నీ నిజమేనని సొల్లు కార్చితే.. చేయాల్సిన పని మొత్తం చేసేసి వెళుతుంది. ముందుగా మాటల్లో పెట్టి.. ఆ తర్వాత వలపు బాణాలు వేస్తుంది. కౌగిట్లోకి తీసుకొని.. అందరు చూస్తుండగానే ముద్దులు పెడుతుంది. ఆ తర్వాత సిగరెట్ వెలిగించి? తను కూడా దమ్ముల మీద దమ్ములు లాగుతుంది. ఆ తర్వాత చీర్స్ అంటూ మందు తాగుతుంది. చేతిలో చేయి వేసి కాలు కదుపుతుంది. రొమాన్స్ చేద్దామంటూ కాలు మీద కాలు వేస్తుంది. ఆ తర్వాత ఆ మైకం నుంచి సదరు వ్యక్తి తేరుకునే లోగానే మాయమవుతుంది. ఈలోగానే పబ్ నిర్వాహకులు బిల్లు చేతులో పెడుతున్నారు. వేలకు వేలను వసూలు చేస్తున్నారు.హైదరాబాదు నగరంలోని పలు పబ్ లలో ఈ తరహా దందా దర్జాగా సాగుతోంది. అయితే ఇలాంటి వ్యవహారాలపై పోలీసులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. పబ్ ల నిర్వాహకులు ఏమాత్రం మారడం లేదు. పైగా ఇతర ప్రాంతాల నుంచి అందమైన యువతులను తీసుకొచ్చి.. ఇలాంటి చీకటి కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇటీవల ఓ పబ్ లో నిర్వాహకులు ఇలాంటి వ్యవహారాలు చేపట్టి కస్టమర్ల నుంచి భారీగా లాగారు. బంజారాహిల్స్ లోని ఓ పబ్ లో అమ్మాయిలను తీసుకువచ్చి దర్జాగా ఆ సాంఘిక కార్యకలాపాలు చేపట్టారు. ఇక ఇటీవల ఓ పబ్ లో పోలీసులు దాడులు చేశారు. 42 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఇందులో 20 మంది వివాహితులు.. 22 మంది యువతులు. వీరంతా కూడా ఆర్థిక అవసరాలకు పబ్ కు వెళ్తున్నారు. అక్కడికి వచ్చిన వారితో చనువుగా ఉంటూ పబ్ నిర్వాహకులు చెప్పినట్టు చేస్తున్నారు. ఆ తర్వాత బిల్లుపై కమిషన్ తీసుకొని ఆర్థిక అవసరాలను తీర్చుకుంటున్నారు. ఇదే విషయాన్ని పోలీసుల ఎదుట చెప్పి ఆ మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. అయితే ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ పబ్ లకు వెళ్లేవాళ్లు జాగ్రత్తగా ఉండాలని.. ముక్కు ముఖం తెలియని మహిళలు పక్కకు వచ్చి కూర్చొని రకరకాల విన్యాసాలు చేస్తే తమకు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. గతంలో బంజారాహిల్స్ లోని కొన్ని పబ్ లలో 175 మందిని ఇదే తరహాలో.. మాదాపూర్ లోని ఓ పబ్ లో 142 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

భూదాన్ భూముల భాగోతంలో ఈడీ విచారణకు ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ హాజరయ్యారు.

భూధాన్ భూముల్లో ఐఏఎస్
అధికారి చేతివాటం
అయోంకుమార్
అయోమయం చేశాడు

మీడియా కంటపడకుండా ఉదయం ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. 50 ఎకరాల భూదాన్ భూములు అన్యాక్రాంతం అయినట్లు అధికారులు గుర్తించారు. విజిలెన్స్ విచారణలో భూదాన్ భూముల భాగోతం బట్టబయలైంది. ఇదే వ్యవహారంలో నాటి ఎమ్మార్వో జ్యోతిపై కేసునమోదు చేశారు. జ్యోతిపై కేసునమోదైన తర్వాత విజిలెన్స్ అధికారులు విచారణ జరిపారు. విజిలెన్స్ విచారణ ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభించి నాడు రంగారెడ్డి జిల్లా కలెక్టర్గా ఉన్న అమోయ్ కుమార్కి నోటీసులు ఇచ్చారు. నాగారంలోని సర్వే నెంబర్ 181, 182లోని 102.2 ఎకరాలపై వివాదం ఉంది. ఇందులో 50 ఎకరాల భూమి భూదాన్కి చెందినదిగా బోర్డ్ వాధిస్తోంది. రికార్డ్ లను తారుమారు చేసి భూములు అన్యాక్రాంతం చేసినట్లు అమోయ్ కుమార్ పై అరోపణలున్నాయి.. దీనిపై విచారణకు ఆయన హాజరయ్యారు..

విద్యార్థులకు ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు..

-జిల్లా ఎస్పీ కే, నారాయణరెడ్డి

వికారాబాద్, శుభ తెలంగాణ: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా లోని పోలీస్ స్టేషన్ ల పరిధిలలోని పాఠశాలలో విద్యార్థులకు ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. . కావున జిల్లా లోని విద్యార్థిని, విద్యార్థులు తెలుగు,ఇంగ్లీష్ మరియు ఉర్దు భాషలలొ నిర్వహించే ఇట్టి వ్యాసరచన పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్పీ కె. నారాయణ రెడ్డి, అన్నారు. విద్యార్థులు రాసిన వ్యాసాలను 28.10.2024 రోజు వరకు ఆన్లైన్ నందు అప్లోడ్ చేయాలని జిల్లా ఎస్పీ తెలిపినారు. వ్యాసరచనలకు సంబంధించిన వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

ఆన్లైన్ లో https://forms.gle/iNv6Y5mSJjW8W1Uj%7 ఈ వెబ్ సైట్ ద్వారా వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుంది. వ్యాసరచన పోటీలు మూడు భాషల్లో అనగా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో అభ్యర్థులు పాల్గొనవచ్చును. వ్యాసరచన పోటీలు కేటగిరీల వారిగా

కేటగిరి-1 : ఇంటర్మీడియట్ స్టూడెంట్స్ వరకు Judicious usages of mobile (విచక్షణతో కూడిన మొబైల్ వాడకం), కేటగిరి-2: డిగ్రీ అండ్ స్టూడెంట్స్ కు my role on making Telangana a drug free state (తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర) అనే అంశాల మీద విద్యార్థులకు "ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు నిర్వర్తించడం జరుగుతుంది ఆన్లైన్లో 28 అక్టోబర్ 2024 వరకు సమర్పించవచ్చును. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు అభ్యర్థులను జిల్లా పోలీస్ కార్యాలయంలో బహుమతుల ప్రధానం చేసి, తదుపరి ఈ ముగ్గురు అభ్యర్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని అన్నారు.

పోలీస్ అధికారి ప్రజాసేవలో, అంకిత భావంతో పనిచేయాలి..

జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి

వికారాబాద్, శుభ తెలంగాణ: గురువారం జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి బంట్వారం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ముందుగా ఎస్పీ పోలీస్ స్టేషన్ విభాగాలను, రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. అదే విధంగా పోలీస్ సిబ్బందితో మాట్లాడి ప్రజాసేవలో మరింత అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ సభ్యులు డిఎస్పి కే. శ్రీనివాస్ రెడ్డి, దారులు సర్కిల్ సిఐసి రఘురాములు, బంట్వరం ఎస్సై మహిపాల్ రెడ్డి ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మర్పల్లి మాజీ ఎంపీపీని పరామర్శించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...

వికారాబాద్, శుభ తెలంగాణ: ఇటీవల అస్వస్థతకు గురై ఆసుపత్రి లో చికిత్స తీసుకొని సంగారెడ్డిలో తన పెద్ద కుమార్తె ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,మాజీ మర్పల్లి మండల ఎంపీపీ రావులపల్లి మోహన్ రెడ్డి ని తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పరామర్శించారు. పరమర్శించిన వారిలో లో మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి ,%యాణ%, వెంకట్ ,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి , పిలారం మైపాల్ రెడ్డి ,మాజీ మునిసిపల్ చైర్మన్ చిగులపల్లి రమేష్ , పట్లూర్ ఎంపిటిసి స్వప్న సురేష్, తదితరులు ఉన్నారు.

వృద్ధుడి అదృశ్యం



చేవెళ్ల, శుభ తెలంగాణ: వృద్ధుడు అదృశ్యమైన ఘటన మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. సీఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. కొంకల్ గ్రామానికి చెందిన ఒగ్గు విఠలయ్య (70) ఈనెల 22వ తేదీ (మంగళవారం) రాత్రి 8 గంటల తర్వాత ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లి పోయాడని తెలిపారు. చుట్టుపక్కల, బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో కుమారుడు ఒగ్గు గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వీరబాబు తెలిపారు.

29వ తేదీ వరకు కాళేశ్వరం బహిరంగ విచారణ

హైదరాబాద్ : కాళేశ్వరంపై విచారణ జరుపుతున్న ఘోష్ కమిషన్ మరోసారి ఓపెన్ కోర్టు నిర్వహించనుంది. ఇంకోసారి ఉన్నతాధికారులు, రిటైర్డు ఇంజినీర్లను విచారించనుంది. ఎవరెవరిని పిలవాలి అనే అంశంపై ఇప్పటికే కమిషన్ అధికారులతో చంద్రఘోష్ భేటీ అయ్యారు. ఇప్పటికే సీడీవో, కాళేశ్వరం కార్పొరేషన్, ఇరిగేషన్ తాజా మాజీ అధికారులను విచారించారు. వీరిలో కొందరిని మళ్లీ విచారించాలని డిసైడ్ అయినట్టు సమాచారం. ఈ నెలాఖరుకు బ్యూరోక్రాట్లు, ఇంజినీర్ల విచారణ పూర్తి చేయాలని అనుకుంటున్నట్టు తెలుస్తోంది. ఈ నెల 29న ఓవరాల్‌గా క్రాస్ ఎగ్జామినేషన్ ఉంటుందని అంటున్నారు.బీఆర్కే భవన్‌లో కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్ర ఘోష్‌తో భేటీ అయ్యారు విజిలెన్స్ చీఫ్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి. విజిలెన్స్, ఎన్డీఎస్ఏ రిపోర్ట్స్‌పై కమిషన్ దృష్టి పెట్టిన నేపథ్యంలో ఈ భేటికి ప్రాధాన్యం ఏర్పడింది. ఫైనల్ నివేదిక ఆలస్యంపై అరా తీశారు ఘోష్. భేటీ అనంతరం కొత్తకోట మాట్లాడుతూ, కాళేశ్వరం కమిషన్‌కు కావాల్సిన డాక్యుమెంట్స్ ఇస్తామని చెప్పినట్టు తెలిపారు. మళ్ళీ ఓపెన్ కోర్టు మొదలవుతోందని, రెండు సెషన్స్‌లో ఇది ఉంటుందన్నారు. ఈ నెలాఖరు వరకు ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ ఫైనల్ రిపోర్ట్ కమిషన్‌కు ఇవ్వనున్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టు డొల్లతనం బయటపడి ఏడాది పూర్తి అయ్యింది. అత్యంత పెద్దదైన ఎత్తిపోతల పథకం ప్రపంచంలోనే ఒక వండర్‌గా నిలిచే ఈ ప్రాజెక్టును తన మెదడు కరిగించి నిర్మాణం చేశానని గొప్పలు చెప్పిన కేసీఆర్ మాటలు నీటిమీద రాతలని రుజువై సంవత్సరం గడిచింది. మేడిగడ్డ కూలిన ఘటనకు ఏడాది పూర్తయింది. 2023 అక్టోబర్ 21న కేసీఆర్ ప్రభుత్వ కాళేశ్వరం ప్రాజెక్ట్ మాయ, తెలంగాణ ప్రజలకు తెలిసొచ్చింది. ప్రపంచ అద్భుత కట్టడం అంటూ లక్ష కోట్ల దాకా అప్పు చేసి నిర్మించిన ప్రాజెక్టులోని ప్రధాన బ్యారేజ్ మేడిగడ్డ కుంగిపోయింది. ఏడవ బ్లాకులో ఉన్న వంతెన నాలుగున్నర ఫీట్ల మేర కుంగిపోయి కనిపించింది. ఏం జరిగిందో తెలియని ఇంజినీర్లు వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ప్రాజెక్టు నిర్మాణం చేశామని అప్పటిదాకా సినిమా చూపించిన అప్పటి ప్రభుత్వ పెద్దలు, ప్రాజెక్టుకు ఏం జరిగిందో బాహ్య ప్రపంచానికి తెలియకుండా దాచేందుకు మేడిగడ్డను నిషేధిత ప్రాంతంగా ప్రకటించారు. తమ నిర్లక్ష్యం బయటపడద్దని మావోయిస్టుల దుశ్చర్య జరిగి ఉండొచ్చు అంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు.ప్రజా పాలన పేరుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రేవంత్ సర్కార్, మేడిగడ్డ బ్యారేజ్ వద్ద నిషేధాజ్ఞలను ఎత్తివేసింది. ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రాజెక్టు పరిస్థితి ఎలా ఉందో తెలంగాణ ప్రజల ముందు ఉంచింది. మంత్రుల బృందం పర్యటనతో ప్రజాప్రతినిధులకు, గత సర్కారు నిర్వాకాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించింది. అంతేకాదు, తెలంగాణలోని ప్రతి ఎకరాకు కాళేశ్వరం నీళ్లు అందించామని మైకుల ముందు ఊదరగొట్టిన బీఆర్ఎస్ పెద్దల బాగోతాన్ని రేవంత్ సర్కార్ లెక్కలతో సహా బయటపెట్టింది. లక్ష కోట్లు ఖర్చు చేసినా, 93 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించిందనే కఠోర నిజాన్ని బయటపెట్టింది. ప్రతి సంవత్సరం కాళేశ్వరం ప్రాజెక్టుపై తెచ్చిన అప్పుకు సుమారు 12 వేల కోట్ల రూపాయలు బ్యాంకులకే చెల్లించవలసిన పరిస్థితి వచ్చింది. ప్రాజెక్టు డీపీఆర్‌లు, నిర్మాణ స్థల ఎంపిక, నిర్మాణం సంస్థల ఒప్పందాలు, నాణ్యత పరీక్షల రిపోర్టులు ఇలా అన్నిట్లోనూ కేసీఆర్ సర్కార్ నిర్లక్ష్యం నిట్టనిలువునా బయటపెట్టింది.

లీగల్ నోటీసుల చుట్టూ రాజకీయాలు

హైదరాబాద్ : తెలంగాణలో రాజకీయాలు లీగల్ నోటీసుల చుట్టూ తిరుగుతున్నాయి. ఈ మధ్యకాలంలో మరింత ఎక్కువైనట్టు కనిపిస్తున్నాయి. రాజకీయంగా ఎదుర్కోలేక లీగల్ నోటీసులు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు రాజకీయ నేతలు.లేటెస్ట్‌గా కేంద్ర మంత్రి బండి సంజయ్ తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేశారంటూ లీగల్ నోటీసులు పంపారు మాజీ మంత్రి కేటీఆర్. దానికి కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా అదే స్థాయిలో రియాక్ట్ అయ్యారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదన్నారు. రాజకీయంగా తమను ఎదుర్కోలేక నోటీసులా? అంటూ ప్రశ్నించారు.విమర్శలకు నోటీసులే సమాధానమా అంటూ మనసులోని మాట బయటపెట్టారు. మేము కూడా నోటీసులు పంపిస్తామని, కాచుకో అంటూ వ్యాఖ్యానించారు. తనను అవమానిస్తే బదులిచ్చానని, మాటకు మాట.. నోటీసుకు నోటీసుతోనే జవాబు ఇస్తానని చెప్పకనే చెప్పేశారు కేంద్రమంత్రి బండి సంజయ్తొలుత వ్యక్తిగతంగా తనపై ఆరోపణలు చేసి అవమానించింది కేటీఆరేనని గుర్తు చేశారాయన. అందుకు బదులుగా తాను మాట్లాడానని, ఆయన బాగోతం ప్రజలకు తెలుసన్నారు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఏం జరిగిందో, ఆ కేసులను ఏ విధంగా నీరుగార్చారో ప్రజలందరికీ తెలుసన్నారు.ఇప్పటివరకు మాటకు మాటతోనే బదులిచ్చానని అన్నారు. చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించే వ్యక్తులమని, మేము ఆ ప్రకారమే ముందుకు వెళ్తామన్నారు కేంద్రమంత్రి బండి సంజయ్. ఈ లెక్కన రేపో మాపో కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చే అవకాశముందని తెలంగాణ బీజేపీ నేతలు చెబుతున్నారు.

క్షమాపణలు చెప్పాల్సిందే

కేంద్రమంత్రి బండి సంజయ్‌కు లీగల్ నోటీసులు ఇచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తన పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ అందులో పేర్కొన్నారు. వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్కు పాల్పడ్డారని ఆరోపించారు కేంద్రమంత్రి బండి సంజయ్. డ్రగ్స్ తీసుకుంటానని తనపై బండి సంజయ్ నిరాధారమైన ఆరోపణలు చేసినట్లు నోటీసులో పేర్కొన్నారు కేటీఆర్. దీనిపై వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే చట్టబద్ధంగా చర్యలు తప్పవని హెచ్చరించారు మాజీ మంత్రి.ఈనెల 19న తెలంగాణలో గ్రూప్-1 అభ్యర్థులు నిరసన ర్యాలీ చేపట్టారు. దానికి సంఘీభావం చెప్పేందుకు వారి వద్దకు మంత్రి బండి సంజయ్ వెళ్లారు. అభ్యర్థుల నిరసనను తనవైపు తిప్పుకునేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేసింది. ఈ క్రమంలో బీజేపీ-బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. ఒకరిపై మరొకరు దుమ్మెత్తి పోసుకున్నారు. గ్రూప్-1 అభ్యర్థుల తరపు ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు తాను సిద్ధమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. పరీక్షల విషయం బండి సంజయ్‌కి ఏం తెలుసని ప్రశ్నించారు కేటీఆర్. గతంలో ఎగ్జామ్ పేపర్ లీక్ చేసిన వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారుఈ క్రమంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా అదే స్థాయిలో రియాక్ట్ అయ్యారు. తాను పేపర్ లీక్ చేసినట్టు కుటుంబ సభ్యులతో ప్రమాణం చేయిస్తారా అంటూ సవాల్ విసిరారు. తప్పుడు రాజకీయాలు చేస్తే ప్రజలు రోడ్ల మీద ఉరికించి కొడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వ్యక్తిగతంగా తనపై మాట్లాడతావా అంటూ రుసరుస లాడారు కేంద్ర మంత్రి. కేటీఆర్ భాష, అహంకారం వల్లే.. మీ నాన్న రెస్ట్ తీసుకుంటున్నారని ధ్వజమెత్తారు. డ్రగ్స్, పేపర్ లీక్‌పై మీ కుటుంబసభ్యులు ప్రమాణం చేస్తే.. తాను సెల్యూట్ చేస్తానని అన్నారు. తన జోలికి వస్తే చీకటి బండారం బయటపెడతానంటూ మండిపడ్డారు సదరు కేంద్రమంత్రి

15 గంటలపాటు నరకయాతన

కరీంనగర్ : తని వృత్తి కల్లు గీత.. నిత్యం కల్లు తీస్తే గానీ పూట గడవదు. రోజులాగే కల్లు గీసేందుకు ఈతచెట్టు ఎక్కాడు. అయితే కొద్దిపాటి వర్షానికి పట్టుతప్పి క్రిందపడిపోయాడు ఓ గీత కార్మికుడు. చిమ్మ చీకట్లలో సాయం అందక, చూసేవారు లేక నిస్సయాకస్థితిలో రాత్రంతా 15 గంటలపాటు నరకయాతన అనుభవించాడు. దట్టమైనా చెట్లపొదలు ఉండడం, ఎవ్వరూ చూడకపోవడంతో రాత్రంతా వనంలోనే ఉండిపోయాడు.పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేట గ్రామంలో ఈ దారుణం చోటు చేసుకుంది. ఎగోలపు నర్సయ్య గౌడ్ కల్లు గీత వృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోజువారిలాగే కల్లు గీసేందుకి ఈత వనం లోకి వెళ్లాడు. కల్లు గీసేందుకు ప్రయత్నించగా ఈతచెట్టు నుండి జారి క్రింద పడ్డాడు. దీంతో అతని వెన్నెముకతో పాటుగా అవయవాలకు తీవ్రగాయాలు అయ్యాయి. చుట్టూ దట్టమైనా పొదలు ఉండడంతో నర్సయ్య గౌడ్‌ని ఎవ్వరూ చూడకపోయారు. రాత్రి సమయంలో దాదాపుగా పదిహేనుగంటలు లేవలేని స్థితిలో నిస్సహాకంగా ఉండిపోయాడు.భారీ వర్షం కురవడంతో తడుస్తూ అర్తనాదాలు చేసిన రాత్రిపూట ఎవ్వరూ పట్టించుకోలేదు. ఉదయం ఎనిమిది గంటల సమయంలో అటువైపుగా వెళ్తున్న వారు గమనించి నర్సయ్య గౌడ్ కుటుంబ సభ్యులకి సమాచారం ఇచ్చారు. దీంతో గీత కార్మికుడిని వరంగల్ ఎంజీఎం అసుపత్రికి తరలించారు. వెన్నెముక, పట్టెముకలకు బలమైన గాయాలు కావడంతో కొనఉపిరితోపోరాడుతున్నాడు నర్సయ్య గౌడ్. కాగా, ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

ఎంజీఎం ఆస్పత్రిలో బయోమెట్రిక్ చోరీ

వరంగల్ : వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో వారం రోజుల వ్యవధిలో మూడు బైక్స్ అపహరణకు గురయ్యాయి. అంతేకాదు ఏకంగా సిబ్బంది హాజరుశాతం నమోదుచేసే బయోమెట్రిక్ యంత్రాలు చోరీకి గురైంది. ఎంజీఎం, నర్సింగ్, పారా మెడికల్ సిబ్బంది హాజరు నమోదు చేసే బయోమెట్రిక్ యంత్రాలు రెండు సోమవారం సాయంత్రం మాయమయ్యాయి. రాత్రి విధులకు హాజరైన సిబ్బంది గుర్తించి భద్రతా సిబ్బంది, వైద్యాధికారులకు సమాచారం అందించారు.దీంతో ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చిలుక మురళి ఆదేశాల మేరకు ఆర్ఎంవో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం ఎంజీఎకు చేరుకున్న పోలీసులు సీసీ ఫుటేజ్ ఆధారంగా అనుమానితుడిని గుర్తించి విచారణ చేపట్టారు. ఎంజీఎంలో మూడు షిప్టుల్లో ఒక్కో షిఫ్ట్‌కు సుమారు 50 మందికిపైగా సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వర్తిస్తుంటారు. జనసంచారం ఉన్న ప్రాంతంలోనే దొంగతనం జరగడంతో భద్రతాచర్యలు పర్యవేక్షిస్తున్న ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు సంస్థకు కలెక్టర్ ఆదేశాల మేరకు మెమో జారీ చేయనున్నట్లు సూపరింటెండెంట్ తెలిపారు

బాలింతలకు యోగ, ధ్యానంపై అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపు

హనుమకొండ : ఆరోగ్యవంత మైన జీవనశైలిలో భాగంగా గర్భిణులు, బాలింతలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడంతో పాటు యోగ, ధ్యానాన్ని అలవర్చుకునే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు.వరంగల్ కాకతీయ వైద్య కళాశాల ఎన్నారై సమావేశ మందిరంలో ఆర్య జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరియు శ్రీ రామకృష్ణ సేవా సమితి, హనుమకొండ నిర్వహణలో ఐసిడిఎస్ సూపర్వైజర్లకు, అంగన్వాడీ టీచర్లకు క్షేత్రస్థాయిలో గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించాల్సిన కార్యక్రమాలపై శిక్షణ శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఐఏఎస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆరోగ్యవంతంగా ఉండేందుకు గర్భిణులు, బాలింతలకు ఉపయోగపడే యోగ, ధ్యానం ఆసనాలతోపాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లకు సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పౌష్టికాహారం, యోగాసనాలు, ధ్యానం, ఇతర ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన వివిధ అంశాల గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లు మండల స్థాయిలో అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించే విధంగా ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. మూడు పద్ధతులను గర్భిణీ స్త్రీలు పాటించడం వలన శ్రేష్టమైన సంతానం కలుగుతుందని అన్నారు.ఈ శిక్షణా కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. ఆర్యజనని అధ్యక్షులు డా? అనుపమ రెడ్డి, శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు, కటంగూరు సత్యనారాయణ రెడ్డి, గైనకాలజిస్ట్ డా? కే.స్వరూపరాణి, జనరల్ ఫిజిషియన్ డా?శివ సుబ్రహ్మణ్యం, పిల్లల డా?విజయ్ కుమార్, జిల్లా శిశు సంక్షేమాధికారి, జయంతి, ఆర్యజనని నిర్వాహకులు ఆనేటి దశరథం, శ్రీమతి భద్ర, సేవా సమితి సభ్యులు, విష్ణువర్ధన్ రెడ్డి, కేవిరావు, రాధిక, అంజనీ దేవి, లక్ష్మీదేవి, అనిత, శ్రీలక్ష్మీ, పార్వతి, శిల్ప, అంగన్‌వాడీ టీచర్లు ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నా సొంత ఇళ్లు లాంటిది

పార్టీ ఫిరాయింపులకు మొదటి నుండి వ్యతిరేకిస్తున్నా..

ప్రస్తుత పరిణామాలపైనే అసంతృప్తి...

కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

జగిత్యాల : కాంగ్రెస్ పార్టీ నా సొంత ఇళ్ళు లాంటిదని, కాంగ్రెస్ పార్టీ మీద నాకు ఎలాంటి కోపం లేదని ప్రస్తుత జరుగుతున్న పరిణామాలపైనే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానని మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.రెండు రోజుల క్రితం దారుణంగా హత్య గురైన జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారు గంగారెడ్డి కుటుంబ సభ్యులను ఆయన నివాసంలో కలిసి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఓదార్చారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూనేను మొదటి నుంచి పార్టీ ఫిరాయింపులను వ్యతిరేకిస్తూ వస్తున్నని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోనా అనుభవం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానని చెబుతూ పార్టీ ఫిరాయింపులకు పాల్పడితే సస్పెండ్ చేయాలనిట్టంలో ఉందనిచట్టంలో ఉన్న కొన్ని లొసుగులను కొందరు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని మండిపడ్డారు. ఫిరాయింపులకు కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ఎప్పుడూ వ్యతిరేకమేనని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజారిటీతో ఉందనిఅలాంటప్పుడు ఇతర పార్టీల వాళ్లని చేర్చుకోవడం దేనికని ఆయన ప్రశ్నించారు.పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం మూలంగా ఆ నియోజకవర్గాల్లోని కరుడు గట్టిన కాంగ్రెస్ క్యాడర్ లో అయోమయం నెలకొందని దీంతో 10 ఏళ్ళు ప్రతిపక్షంలో ఆపార్టీ నాయకులతో పోరాటం చేసిన వారికి పార్టీ ఫిరాయింపుల వల్ల ఇబ్బందులు ఎదరవుతున్నాయని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.

అంబర్ పేటలో దారుణ హత్య

హైదరాబాద్ : అంబర్ పేట్‌లో దారుణం జరిగింది. వృద్ద దంపతులు లింగా రెడ్డి, ఊర్మిళ దేవిని దారుణంగా హత్య చేశారు దుండగులు. వీరి కుమార్తెలు ఇద్దరూ అమెరికాలో స్థిర పడ్డారు. దీంతో వీళ్లు ఒంటిరిగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఇంట్లోకి చొరబడిన దుండగులు.. వాళ్లద్దరిని దారుణంగా నరికి చంపారు. ఈ ఘటన మూడు రోజుల క్రితం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే.. తాజాగా అంబర్ పేట్ సాయిబాబా నగర్‌లో హత్యకు గురైన వృద్ద దంపతులు లింగా రెడ్డి, ఊర్మిళ దేవి కుటుంబ సభ్యులను కేటీఆర్ పరామర్శించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అంబర్ పేట్ సాయి బాబా నగరంలో ఎన్నో ఏళ్ల నుంచి ప్రజలు శాంతియుతంగా ఉంటున్నారు. కానీ ఇటీవల లింగారెడ్డి, ఊర్మిళా దేవిని పట్టపగలే అతి దారుణంగా చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో ప్రతి మనిషినీ.. ఈ జంట హత్య కలిచివేసిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇదిలా ఉంటే..లింగా రెడ్డికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ లోని అనేక చోట్ల 10 లక్షల సీసీ కెమరాలు ఏర్పాటు చేయడం జరిగింది. బస్తీ, బస్తీకి సీసీ కెమరాలు పెట్టాం అన్నారు. అలాగే శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీపడలేదని కేటీఆర్ పేర్కొన్నారు. తమ హయాంలో పోలీసులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చి పని చెయ్యండని చెప్పామన్నారు. శాంతి భద్రతలు బాగుంటే రాష్ట్రంలో పెట్టుబడులు వస్తాయని కేటీఆర్ తెలిపారు. ఇప్పటి వరకూ లింగారెడ్డి, ఊర్మిళ జంట హత్య కేసును పోలీసులు చేదించలేకపోయారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవని జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డే అంటున్నారు. హోంశాఖ మంత్రిని నియమించమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేడుకుంటున్నా అని.. కేటీఆర్ అన్నారు.పోలీస్‌లను తమ మీద, అశోక్ నగర్‌లో చదువుకునే పిల్లలు మీద కాంగ్రెస్ నేతలు ఉసుగొల్పడం సరికాదన్నారు. సమర్ధవంతమైన పోలీసు అధికారులు చాలా మంది ఉన్నారు. వారికి ఫ్రీడమ్ ఇవ్వండి.. పని చేయమని చెప్పండన్నారు. ఎవరో వస్తారు.. ఏదో చేస్తారు అని ప్రజలు ఎదురు చూడవద్దన్నారు. హైదరాబాద్‌లో నివసించే ఎవరికైనా ఇబ్బంది కలిగితే తమకు చెప్పుకోవచ్చన్నారు. .

ముత్యాలమ్మ ఆలయం పున: ప్రతిష్ట

హైదరాబాద్ : తెలంగాణ గంగా జమునా సంస్కృతికి విఘాతం కలిగించే చర్యలను ఏమాత్రం సహించబోమని మంత్రి కొండా సురేఖ అన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు, వ్యక్తులు ఎవరూ దేవాలయాలపై రాజకీయాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. దైవాన్ని మతాల ప్రాతిపదన విభజించవద్దని హితవు పలికారు.చారిత్రకమైన హైదరాబాద్ నగరం మత సామరస్యతకు, సర్వమతాల సంరక్షణకు ఆలవాలంగా ఉండి, గంగా జమునా తెహజీబ్‌ను కాపాడుకుంటూ వస్తుందని తెలిపారు. సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ విగ్రహ ధ్వంసం ఘటనను రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకున్నదని అన్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే నిందితున్ని అరెస్టు చేశామని గుర్తు చేశారు. నిందితునికి చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చూస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ సర్కారు చేతల ప్రభుత్వమని, మాటల ప్రభుత్వం కాదని స్పష్టం చేశారు. ఈ ఘటనలో కొంతమంది అల్లరి మూకలు చేరి, మత సామరస్యతకు భంగం కలిగేలా చేస్తున్నారన్నారు సురేఖ. ప్రతిపక్షాలు ఈ అంశాన్ని రాజకీయం చేయడం సరికాదని సూచించారు. ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా చర్యలు చేపట్టిందని వివరించారు. సంఘటన జరిగిన వెంటనే అక్కడికి దేవాదాయ శాఖ అధికారులను పంపించి సమగ్ర వివరాలు సేకరించినట్టు తెలిపారు. నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. మిగతా పార్టీల మాదిరి తాము గుడులపై, ప్రజల నమ్మకాలపై రాజకీయాలు చేయదలుచుకోలేదని స్పష్టం చేశారు. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ముత్యాలమ్మ ఆలయాన్ని సందర్శించాలని ఆదేశించినట్టు మంత్రి సురేఖ వెల్లడించారు.

హైకమాండ్ ఆదేశాలతో పార్టీలో చేర్చుకున్నాం

హైదరాబాద్ : రాష్ట్రంలో ఎమ్మెల్యేల చేరికలకు తమ పార్టీ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని చెప్పారు. ఇక జగిత్యాల కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రతిష్ఠకు ఎక్కడా భంగం వాటిల్లకుండా చూసుకుంటామని స్పష్టం చేశారు. జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడు గంగారెడ్డి హత్యపై పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడామని పేర్కొన్నారు.ఘటనపై విచారణ జరుగుతోందని, అన్ని విషయాలు త్వరలోనే వెల్లడవుతాయన్నారు. ఈ మేరకు ఘటన జరిగిన వెంటనే తాను జీవన్‌రెడ్డితో మాట్లాడానని, ఆయన ఆవేదనతో మాట్లాడుతున్నారని మహేష్ గౌడ్ వివరించారు. మరోవైపు కొత్తగా వచ్చిన నాయకులు, పాత నాయకులతో కలిసిపోవాలని ఆయన సూచించారు. ఈ సమస్య ఒక్క జగిత్యాలలోనే కాకుండా మరికొన్ని ప్రాంతాల్లో ఎదురవుతోందన్నారు. తొందర్లోనే చక్కదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు.

కుంగిన డ్రైనేజ్

హైదరాబాద్ : హైదరాబాద్‌లో మంగళవారం రాత్రి భారీగా నాలా రోడ్డు కుంగిపోయింది. గోషామహల్‌లో దారుసలామ్ నుంచి చాక్నావాడికి వెళ్లే రోడ్డు లో ప్లైవుడ్ దుకాణాల ముందు రోడ్డు కుంగిపోయింది. రోడ్డు కూలిపోయి అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో కుప్పకూలిపోయింది. మంగళవారం రాత్రి 2గంటల ప్రాంతంలో ఇది జరిగింది. అర్ధరాత్రి సమయం కావడంతో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. శివరేజ్ పెద్ద నాలా అతిపూరాతనమైనదని స్థానికులు చెప్తున్నారు. ప్రస్తుతం కుంగిన ప్రదేశానికి 200వందల మీటర్ల దూరంలో గతంలో కూడా నాలా రోడ్డు డ్రైనేజ్ లో కూలిపోయింది. 2022 డిసెంబర్‌లోనూ ఈ మార్గంలో నాలా కూలిపోయిన ఘటన చోటు చేసుకుంది.

శరీరంలో ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా?

ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. అందుకే.. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం.. అయితే.. శాఖాహారులు తరచుగా ఎదుర్కొనే ప్రధాన సమస్య బి12 విటమిన్ లోపం.. ఈ విటమిన్ లోపం ఉంటే.. కొన్ని స్పష్టమైన లక్షణాలు రూపంలో బయట పడుతూ ఉంటుంది. వాటిని గమనిస్తూ వైద్యుల సూచన మేరకు విటమిన్ బి 12 భర్తీ చేస్తూ ఉండాలి. నాడుల ఆరోగ్యం, ఎర్ర రక్త కణాల ఉత్పత్తి, మెదడు పనితీరులకు బి12 అవసరం.. ఈ విటమిన్ లోపిస్తే పలు రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి బి 12 లోపంతో తలెత్తే సమస్యలు ఏంటి..? దీని లోపంతో శరీరంలో ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి.. వీటన్నింటి మీద అవగాహన ఏర్పరచుకోవడం తప్పనిసరి.. కావున బి 12 విటమిన్ లోపం ఉంటే శరీరంలో ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో తెలుసుకోండి.. విటమిన్ బి 12 లోపం ప్రారంభంలో చేతుల్లో, పాదాల్లో సూదులతో పొడుస్తున్నట్టు అనిపిస్తుంది. ఈ చిత్రమైన లక్షణానికి కారణం బి 12 లోపం. ఈ లోపం కారణంగా నాడీ కణాలు సమర్థంగా పనిచేయకపోవచ్చు. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే నాడులకు మరింత నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది.. కాబట్టి చేతుల్లో, పాదాల్లో సూదులతో గుచ్చుతున్నట్టు అనిపించినా మంటగా అనిపించినా వెంటనే వైద్యుల దృష్టికి తీసుకువెళ్లాలి. అలాగే విటమిన్ బి12 తగ్గితే రక్తంలో ఆక్సిజన్ మోతాదు కూడా తగ్గుతుంది. దీంతో రక్తాన్ని సరఫరా చేయడం కోసం గుండె అవసరానికి మించి కష్టపడాల్సి వస్తుంది. ఈ కారణంగా గుండె దడ పెరుగుతుంది. అకస్మాత్తుగా గుండె వేగంగా కొట్టుకోవడం మొదలుపెట్టినా, గుండె వేగంలో హెచ్చుతగ్గులు గమనించినా బి-12 లోపం ఉందని గమనించాలి.బి 12 లోపంతో బాధపడే వ్యక్తుల చర్మం పాలిపోయి జీవం కోల్పోతుంది. దీనికి కారణం ఎర్ర రక్త కణాల ఉత్పత్తి తగ్గడమే. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి బి12 దోహదపడుతుంది. ఈ విటమిన్ లోపిస్తే రక్తహీనత తలెత్తి, చర్మం పాలిపోతుంది. దాంతో చర్మం లేత పసుపు రంగులోకి మారుతుంది. ఇలా చర్మం రంగు మారితే విటమిన్ బి 12 లోపం ఉందని గ్రహించాలి. బి12 విటమిన్ లోపం ఉంటే నోటిలో అల్సర్లు, పుండ్లు ఏర్పడతాయి.. అంతేకాకుండా నోట్లో తరచూ పుండ్లు ఏర్పడుతూ.. అవి తగ్గడానికి చాలా సమయం పడుతూ ఉంటుంది.

ప్యాకెట్ పాలను పచ్చిగా తాగాలా?

చాలా మందికి అల్పాహారంగా ఓట్స్ లేదా కార్న్‌ఫ్లేక్స్ తినడం అలవాటు. కాబట్టి వీరికి తప్పనిసరిగా పాలు అవసరం. ఇంట్లో పిల్లలు ఉంటే ప్రతిరోజూ ఒక గ్లాసు పాలు తప్పకుండా ఇవ్వాలి. అలాగే చాలా మందికి రాత్రి పడుకునే ముందు గ్లాసు పాలు తాగే అలవాటు ఉంటుంది. కొందరైతే కొద్దిగా పసుపు కలిపి పాలు తాగుతుంటారు. రోజూ పాలు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు తక్కువేమీ కాదు. శరీరంలో కాల్షియం లోపాన్ని పూరించడానికి పాలు సహాయపడుతుంది. పాలలో కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం, విటమిన్ డి వంటి వివిధ క్రియాశీల పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. నిత్యం పాలు తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. రోగాలు త్వరగా నయం కావాలంటే పాలు తాగడం మంచిది. పాలలో ఉండే అనేక ప్రయోజనకరమైన పదార్థాలు దంతాలు, ఎముకల సంరక్షణలో సహాయపడతాయి. చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే పాలు కూడా చాలా ముఖ్యం. అయితే చాలా మంది ప్యాకెట్ పాలు వాడుతుంటారు. మార్కెట్ నుండి కొనుగోలు చేసిన ప్యాకేజ్డ్ పాలు ఆరోగ్యానికి సురక్షితమేనా? ప్యాకెట్ పాలను నేరుగా పచ్చిగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదేనా? లేదా కాచినవే తీసుకోవాలా? గతంలో ఆవులు, గేదెల నుంచి సేకరించిన పాలను వినియోగించేవారు. ప్రస్తుతం అందరూ 'టెట్రా ప్యాక్' లేదా ప్యాకెట్ పాలను వాడుతున్నారు. అన్ని చోట్లా ఈ పాలను వినియోగించే ట్రెండ్ కూడా పెరిగింది. కానీ ప్యాకెట్ పాలు పాశ్చరైజ్డ్ చేసి ఉంటాయి. పాలను స్టెరిలైజ్ చేసి నిల్వ చేసే ప్రక్రియను పాశ్చరైజేషన్ అంటారు. పాలను 72 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్ద 15 సెకన్ల పాటు ఉడకబెట్టడం ద్వారా ప్రత్యేక పద్ధతిలో ఎక్కువ కాలం నిల్వ చేయడానికి పాశ్చరైజ్ చేస్తారు. మార్కెట్‌లో స్టెరిలైజ్ చేసి ప్యాక్ చేసిన పాశ్చరైజ్డ్ పాలను కాగబెట్టకుండా పయోగించవచ్చని చాలా మంది అనుకుంటారు. కానీ స్టెరిలైట్ చేసినా మరిగించకుండా పాలను నేరుగా తీసుకోవడం సరికాదని వైద్యులు చెబుతున్నారు. ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఎక్కువట. కాబట్టి పాశ్చరైజేషన్ పాలను తప్పనిసరిగా కాగబెట్టి వినియోగించాలి.

రెండు అరచేతులు కాసేపు రుద్దితే

అప్పుడప్పుడు చాలా మంది రెండు అరచేతులు రుద్దుతుంటారు. రెండు చేతుల అరచేతులను రుద్దడం ముద్రా దోషమని చాలామంది నమ్ముతారు. అలాగే చాలా మందికి తరచుగా చెమటతో చేతులు తడిసిపోతుంటాయి.ముఖ్యంగా చలికాలంలో ఈ సమస్య ఎక్కువగా సంభవిస్తుంది. ఇలాంటప్పుడు కూడా చేతులు మళ్లీ మళ్లీ రుద్దుంటారు. చాలా మంది ఎగ్జామ్ హాల్‌లో కూర్చున్నప్పుడు లేదా ఇంటర్వ్యూ ఇస్తున్నప్పుడు టేబుల్ కింద పదేపదే చేతులు రుద్దుతుంటారు. పరీక్షలు లేదా ఇంటర్వ్యూల ఒత్తిడి నుంచి బయటపడటానికి ఇలా చేస్తే ప్రయోజనం ఉంటుంది. భయం, మానసిక ఆందోళన, చంచలత్వం సంభవించినప్పుడు కూడా దీన్ని చేయవచ్చు.ఈ విధానం మనస్సుకు సానుకూల శక్తిని ప్రసారం చేయడానికి ఉద్దీపనగా పనిచేస్తుంది. ఈ ముద్ర మానసిక స్థితిని నిర్వహించడానికి, మనస్సును శాంతపరచడానికి కూడా సహాయపడుతుంది. రెండు చేతుల అరచేతులను రుద్దడం వల్ల కలిగే ప్రయోజనాలు చాలానే ఉన్నాయి. రెండు చేతుల అరచేతులను రుద్దడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. అప్పుడు శక్తి ప్రసారం అవుతుంది. మంచి మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇది సహాయపడుతుంది. మీరు ఎప్పుడైనా ఏకాగ్రత లోపిస్తే లేదా అనిశ్చితితో బాధపడుతుంటే, ఈ విధానాన్ని ఉపయోగించవచ్చు. చేతులు రుద్దడం కూడా నాడీ ఉద్రిక్తతను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. మీరు ఏదైనా విషయం గురించి ఆందోళన చెందుతుంటే రెండు చేతుల అరచేతులను రుద్దడం ద్వారా మీరు దీనిని అదిగమించవచ్చు. ఈ ట్రిక్ శారీరక అలసటను కూడా అదుపులో ఉంచుతుంది. ఆనందం, విచారం, నిరాశ, వీటిలో ఏదీ అతిగా ఉండటం మంచిది కాదు. దాంతో మనసుపై ఒత్తిడి పెరుగుతుంది. శారీరక, భావోద్వేగ బాధల నుంచి ఉపశమనం కలిగించి, భావోద్వేగాలను నియంత్రణలో ఉంటాయి.మనస్సు చంచలంగా ఉంటే లేదా నాడీ ఉద్రిక్తతను నియంత్రించలేకపోతే నిద్ర రాదు. కాబట్టి మీరు రాత్రి నిద్రపోయే ముందు రెండు చేతుల అరచేతులను రుద్దడానికి ప్రయత్నించవచ్చు. శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో సహాయపడుతుంది.

గోరువెచ్చని నీరు తాగితే బరువు తగ్గుతారా?

రోజూ వేడి నీరు తాగడం వల్ల శరీరంలోని విష పదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా ఉదయం నిద్రలేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో సగం నిమ్మకాయ పిండుకుని తాగడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. ఇది శరీరంలో ఉండే విషాన్ని తొలగిస్తుంది. ఇది కాలేయానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. రోజూ ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగడం వల్ల జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉండడమేకాకుండా జీవక్రియ వేగవంతం అవుతుంది. అంతేకాదు బరువును తగ్గించడంలో ఎంతోబాగా సహాయపడుతుంది. అలాగే ఉదయాన్నే వేడినీళ్లు తాగడం వల్ల మలబద్ధకం, అజీర్తి వంటి సమస్యలు దరిచేరవు. రోజూ ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగడం వల్ల చర్మ ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇది చర్మంలోని టాక్సిన్స్, మురికిని తొలగిస్తుంది. వేడి నీటిని తాగడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. తద్వారా చర్మ సమస్యలు కూడా దూరం అవుతాయి. అంతే కాకుండా చర్మం పొడిబారకుండా చేసి హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. వేడి నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో కొవ్వు కరిగిపోతుంది. బరువు అదుపులో ఉండడమే కాకుండా జీవక్రియను వేగవంతం చేస్తుంది. స్నానానికి ముందు ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగడం వల్ల రక్తపోటు తగ్గుతుందని వైద్యనిపుణులు వెల్లడిస్తున్నారు.

పసుపును ఇలా తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలం..!

పసుపు- వేడినీరు: ఉదయం ఖాళీ కడుపుతో అర టీస్పూన్ పసుపును ఒక గ్లాసు వేడి నీటిలో కలిపి తాగడం వల్ల శరీరం డిటాక్సిఫై అవుతుంది. అంతేకాదు దీనివల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. ఇది ఆహారాన్ని జీర్ణం చేయడంలో ఉపయోగపడుతుంది. తద్వారా బరువును తగ్గించడంలో సహాయపడుతుంది. దీర్ఘకాలిక మంట గుండె జబ్బులు, క్యాన్సర్, అల్జీమర్స్ వ్యాధితో సహా అనేక రకాల ఆరోగ్య సమస్యలను దూరం చేస్తుంది. పసుపు నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల శరీరంలో మంట తగ్గుతుంది, ఇది దీర్ఘకాలిక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. పసుపు-పాలు: రాత్రి పడుకునే ముందు ఒక కప్పు వేడి పాలలో పసుపు కలుపుకుని తాగండి. మంచి నిద్రతో పాటు, కొవ్వు కూడా తగ్గుతుంది. అజీర్తి, ఛాతీలో మంట వంటివి తగ్గిపోతాయి. కీళ్ల నొప్పుల నుంచి తప్పించుకోవచ్చు. ఇంకా రక్తపోటు నియంత్రణలో వుంచుతాయి. ఈ పాలలోని గుణాలు రోగ నిరోధక శక్తిని బలోపేతం అవుతుంది. జీవక్రియల పనితీరు మెరుగవుతుంది. దీనివల్ల అదనపు బరవు తగ్గి కంట్రోల్‌లో వుంటుంది. కేన్సర్ వచ్చే అవకాశాలను బాగా తగ్గిస్తుంది. కనుక పసుపు పాలను తాగుతూ వుంటే అనారోగ్యాలను దరి చేరనివ్వదు. పసుపు, నిమ్మరసం తాగితే శరీరంలో కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపస్తాయి. కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. శ్వాసకోశ సమస్యల నుంచి రక్షణ కలిగిస్తాయి. పసుపు, నిమ్మరసం కలిపి సేవిస్తే కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందవచ్చు. పసుపు, నిమ్మ రసం వల్ల గుండె జబ్బులను దూరం పెట్టొచ్చు. వీటిలో ఉండే యాంటీయాక్సిడెంట్లు, యాంటీ డిప్రెసెంట్ గుణాలు ఒత్తిడిని తగ్గిస్తాయి. నిమ్మరసం, పసుపు మిశ్రమాన్ని ముఖానికి ఫేస్ ప్యాక్‌లా ఉపయోగించవచ్చు. చర్మ సమస్యలు తగ్గుతాయి. ముఖంను అందంగా మార్చుతుంది. పసుపు -దాల్చిన చెక్క: పసుపు దాల్చిన చెక్క పొడిని కలిపి వేడి నీటిలో తాగడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది, ఇది కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా వేగంగా బరువు తగ్గడానికి అవకాశం ఉంటుంది. పెరుగుతున్న జీవక్రియతో పాటు, పసుపు శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది, దీని కోసం శరీరంలోని విష పదార్థాలను తొలగిస్తుంది. ఇది జీవక్రియను పెంచుతుంది,కొవ్వును వేగంగా కరిగిస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు వాపు,నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. పసుపు- అల్లం టీ: తేనె, నిమ్మకాయలతో కలిపి అల్లం, పసుపు టీ తీసుకోవడం వల్ల వాపు తగ్గుతుంది. జీవక్రియ కూడా మెరుగుపడుతుంది. అల్లంలో జీర్ణం ఎంజైములు ఉత్పత్తి చేసే శక్తి ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థకు సహాయపడుతుంది. కాబట్టి ఈ రెండు కలిపి తీసుకోవడం వల్ల అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు రావు. పొట్ట ఆరోగ్యం చక్కగా ఉంటుంది. పసుపు, అల్లం ఈ రెండిట్లో కూడా యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కాబట్టి రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అంటు వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది.

Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110